بِسۡمِ اللهِ الرَّحۡمٰنِ الرَّحِیۡمِ نَحۡمَدُہٗ وَنُصَلِّیۡ عَلٰی رَسُوۡلِہِ الۡکَرِیۡمِ وَعَلٰی عَبۡدِہِ الۡمَسِیۡحِ الۡمَوۡعُوۡدِ

وَلَقَدۡ نَصَرَکُمُ اللّٰہُ بِبَدۡرٍ وَّاَنۡتُمۡ اَذِلَّۃٌ (ఆలె ఇమ్రాన్:124)

# బదర్

(Telugu)వార పత్రిక

Weekly BADAR Qadian

www.akhbarbadrqadian.in

సంపాదకులు: సయ్యద్ రసూల్ నియాజ్

ఉపసంపాదకులు: ముహమ్మద్ అక్బర్

సంపుటి 6 సంచిక 34

వార్షిక చందా 575/-రూ॥

26 ఆగష్టు, 2021 క్రీ, శ. 26 జహూర్ 1400 హి, శ.

16 మోహర్రం 1443 హి, ఖ.


## అహ్మదియ్యా వార్తలు

సయ్యద్నా హజ్రత్ అమీరుల్ మోమినీన్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్, అల్లాహ్ తాలా దయతో క్షేమంగా యున్నారు. **(అల్ హందులిల్లాహ్)**

జమాఅత్ సభ్యులు హుజూరె అన్వర్ గారి ఆయురారోగ్యముల కొరకు, ఉన్నత ఆశయ సాధనాల కొరకు, వారి ప్రత్యేక రక్షణ కొరకు దుఆలు చేయగలరు. అల్లాహ్ తాలా హుజూర్ ను అనుక్షణం రక్షించుచూ దైవదూతలతో సహాయ, సహకారములు అందించుగాక! *(ఆమీన్).*

اَللّٰھُمَّ اَیِّدۡ اِمَامَنَا بِرُوۡحِ الۡقُدُسِ وَبَارِکۡ لَنَا فِیۡ عُمُرِہٖ وَاَمۡرِہٖ۔

## పవిత్ర ఖుర్ఆన్ బోధనలు

اَفَلَا یَتُوۡبُوۡنَ اِلَی اللّٰہِ وَیَسۡتَغۡفِرُوۡنَہٗ ؕ وَاللّٰہُ غَفُوۡرٌ رَّحِیۡمٌ ○

అనువాదం: కనుక వారు పశ్చత్తప్తులై అల్లాహ్‌ను క్షమాభిక్షను యాచించరా? నిజమునకు అల్లాహ్ క్షమాగుణ ప్రపూర్ణుడు, పరమ కారుణ్యమూర్తి.

( మాయిదా: 75).

నిజం చెప్పదలచినచో ఎవరైతే దేవునితో స్వచ్ఛమైన అనుబంధాలను పెంచుకుంటారో వారు పూర్వపు సన్మార్గులు పొందిన అనుగ్రహాలతో సత్కరించబడుతారు.

**ఉపదేశము: సయ్యదినా హజ్రత్ మసీహ్ మౌవూద్ వ మహ్దియే మౌవూద్ అలైహిస్సలాతు వస్సలాం.**

అల్లాహ్ తాలా స్వచ్ఛమైన విజ్ఞానానికి మూలమైన మరియు కేంద్ర బింధువైన పవిత్ర ఖుర్ఆన్‌ను ఈ సమజానికి అనుగ్రహించాడు. పవిత్ర ఖుర్ఆన్‌లో పేర్కొనబడిన వాస్తవాలను, అవగాహనలను పొందిన వ్యక్తి కి, అదే విధముగా నిజమైన నిష్టాపరతను, దైవభీతిని పొందిన వ్యక్తికి బనీ ఇస్రాయిల్ ప్రవక్తలను పోలినటు వంటి వారికి అనుగ్రహించబడు విజ్ఞానమును అనుగ్రహించబడును. హాఁ ఒక వ్యక్తికి ఆయుధంను ఇచ్చినప్పుడు అతడు దానిని సధ్వినియోగ పర్చుకోన ట్లైయితే అది అతని తప్పు అవుతుంది గాని ఆయుధం తప్పు అనబడదు. ఇది నిజం. నేడు ప్రపంచ పరిస్థితి కూడ ఈ విధముగానే ఉన్నది. ముసల్మానులకు పవిత్ర ఖుర్ఆన్ వంటి ఒక గొప్ప అసాధారణమైన అనుగ్రహాన్ని అనుగ్రహించినప్పటికి, అది అన్ని రకాల మార్గభ్రష్టత్వాల నుండి మోక్షమును ప్రసాదించునదై నప్పటికి, అన్ని రకాల అంధాకారముల నుండి బయటకి తీయు సామర్థ్యమును కల్గి యున్నప్పటికి ముసల్మానులు ఆ గ్రంథాన్ని అనుసరించ కుండా వదిలి వేశారు. ఆ గ్రంథ పవిత్ర బోధనలను కూడ పట్టించుకోలేదు. ఫలితముగా వారు ఇస్లాం నుండి చాలా దూరం వెళ్ళిపోయారు. నేడు వారు వాస్తవికత పట్ల అజ్ఞానంగా, అవగాహన రహితముగా ఉన్నందున వారి ముందు స్వచ్ఛమైన ఇస్లామీయ బోధనలను ప్రవేశపెట్టిన కూడ వారు ఒక స్వచ్ఛమైన విశ్వాసుడిని అవిశ్వాసుడనే అంటారు.

చాలా మంది పోకరితనంతో మరియు విచ్చల విడితనంతో జీవితాన్ని జీవిస్తుంటారు. వారు ప్రాపంచిక గౌరవాన్ని, హుందాతనాన్ని, సిరి సంపదలను సంపాధించాలని కోరుకుంటారు. ఇలాంటి కోరికలు, ఇష్టాలను నెరవేర్చుకోవడం కోసం వ్యూహాలు, ప్రణాళికలు రచిస్తూ, రచిస్తూ తమ జీవితాన్నే కోల్పోతుంటారు. వారి కోరికలు నెరవేరక ముందే మరణం వారిని పలుకరిస్తుంటుంది. వారికి కూడ అల్లాహ్ తాలా శక్తి సామర్థ్యములను అనుగ్రహించాడు. వారు ఆ శక్తి సామర్థ్యములను ఉపయోగించుకున్నచో వారు జీవిత పరమార్థాన్ని పొందేవారు. అల్లాహ్ తాలా పిసినారి తనంను చూపలేదు. కాని వారే తమ శక్తి సామర్థ్యములను సరిగా ఉపయోగించుకోలేదు. ఇది వారి దురదృష్టం. ఆయా శక్తి సామర్థ్యములను ఉపయోగించుకున్న వారే అదృష్ట వంతులు, శుభప్రదమైనవారు. ఎవరైన ఎవరితోనైన మీరు దేవునికి భయపడండి, అతని ఆదేశాలను పాటించండి, అతని నిషేదాలకు దూరముండండి అని చెప్పినచో అధికులు మేము ఏమైన దైవజనులము కావాలని కోరుకుంటున్నామా? అని సమాధానం ఇస్తుంటారు. ఇలాంటి పదాలు నా దృష్టిలో అవిశ్వాసాన్ని తలపిస్తుంటాయి. దేవునిపై కూడ చెడు అభిప్రాయాన్ని చూపిస్తుంటాయి. దేవుని వద్ద ఏమైన కొరత ఉన్నదా? అవి ప్రభుత్వ ఉధ్యోగాలు కావు కదా అయిపోవడానికి. నిజం చెప్పదలచినచో ఎవరైతే దేవునితో స్వచ్ఛమైన అనుబంధాలను పెంచుకుంటారో వారు పూర్వపు సన్మార్గులు పొందిన అనుగ్రహాలతో సత్కరించబడుతారు.

(మల్ఫూజాత్ సంపుటి 1, పుట 318, ప్రచురణ 2018, ఖాదియాన్).

(గత సంచికత తరువాత)

వారు ఆఁ హజ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లంతో కేవలం అసూయ వలన శత్రుత్వమును పెంచుకున్నారు. కావున హుజూర్ (స) అసాధారణమైన విజయాలను చూసిన ప్రతిసారి వారి అసూయ దూరం కాసాగింది. అందుకే వారికి కూడ మేముకూడ ముసల్మానులమైనచో ఎంత బాగుండేదో అని పదే పదే అనిపించి ఉండవచ్చును.

అదే విధముగా వారు బదర్ యుద్ధంలో హత్య చేయబడుచున్నప్పుడు కూడ వారి మనస్సులు మేము ముసల్మానులమైనచో ఎంత బాగుండేదో అని అనిపించి ఉండవచ్చును.

మొత్తానికి ఇస్లాం యొక్క విజయాలు శత్రువుల మనస్సులో మనం కూడ ముసల్మానులమైనచో ఎంత బాగుండునో అనే కోరికలను కల్పించి ఉండవచ్చును. దాంభికుల పలుకులను పవిత్ర ఖుర్ఆన్ ఎంతో స్పష్టముగా పేర్కొన్నది. బహుశా అవిశ్వాసుల పరిస్థితి కూడ ఈ విధముగానే ఉండవచ్చును. ఇది స్వాభావిక లక్షణం, దీనిని మనం కొట్టి పడవేయలేము.

నా దృష్టిలో పై అర్థాలు గాకుండా మరోక అర్థం కూడ ఉన్నది. విశ్లేషకులు సాధారణముగా బహ్యా భావ జాలంను, స్పష్టత, అనర్గాళత, అద్భుతాలపై చర్చిస్తుంటారు. పవిత్ర ఖుర్ఆన్ బోధనల విశిష్టతలపై చాలా తక్కువగా చర్చిస్తుంటారు. పవిత్ర ఖుర్ఆన్ అవతరణ యొక్క ముఖ్యోద్దేశము, దాని సంపూర్ణత, ఆకర్షనీయమైన బోధనలను గూర్చి తిల్క ఆయాతుల్ కితాబ్‌లో సూచన ప్రాయంగా తెల్పినట్లు నేను భావిస్తున్నాను. అదే విధముగా రుబమా యవద్దుల్లజీన కఫరూలో ఈ విశిష్టకరమైన బోధనల పట్ల అసూయ ఉన్నట్లు పేర్కొనడం జరిగింది.

## మహా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం ప్రవచనాలు

### జకాత్ మరియు దానధర్మాలను త్వరగా చెల్లించవలెనని ప్రోత్సహించుట:-

(1419) హజ్రత్ అబూహురైరహ్ రజియల్లాహ్ అన్‌హు ఇలా ఉల్లేఖించారు. ఒక వ్యక్తి రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఇలా విన్నవించుకున్నాడు. ఓ రసూలుల్లాహ్! ప్రతిఫలము దృష్ట్యా ఏ దానధర్మము గొప్పది అని అడిగాడు. అందుకు హుజూర్ (స) నీవు ఆరోగ్యముగా ఉన్నప్పుడు, ధనమును సంపాధించాలనే ఆకాంక్ష కల్గి, పిసినారి తనంను చూపుతున్న వేళ, ఎక్కడ పేదవాడివి అవుతావో అనే భయం ఒకవైపు మరియు మరోవైపు ధనవంతుడివి కావాలనే బలమైన కోరిక కల్గిన యున్నప్పుడు చేయునట్టి దానధర్మములు చాలా గొప్పవి అనబడుతాయి. ప్రాణం పోవు క్షణం వరకు వేచి ఉండకుము. ఆ సమయంలో నీవు ఫలాన వ్యక్తికి ఇంత, ఫలాన వ్యక్తికి ఇంత ఇవ్వుము అని లెక్కలు చెప్పవలసిన పరిస్థితి రానివ్వకుము. నిజానికి చూసుకున్నచో ఆ సమయంలో వారికే వాటిపై హక్కు ఉండును.

### పొడువాటి చేయి అనగా దానధర్మగుణం:-

(1420) హజ్రత్ ఆయిషా రజియల్లాహ్ అన్‌హా ఇలా ఉల్లేఖించారు: దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం పవిత్ర సతీమణులలో కొందరు దైవ ప్రవక్తను “ మాలో ఎవరు త్వరగా మిమ్ములను చేరుకుంటారు?” అని అడిగారు. అందుకు హుజూర్ (స) ఎవరి చేతులు ఎక్కువగా పొడువుగా ఉండునో వారే ముందుగా చేరుకుంటారు అని సమాధానం ఇచ్చారు. అందుకు వారందరు ఒక కర్ర సహాయంతో తమ చేతులను కొలుసుకోగా హజ్రత్ సౌదఅ రజి గారి చేతులు అందరి కన్న పొడువుగా ఉన్నట్లు తేలింది. కాని చేతులు పొడువుగా ఉండడం అనగా దాన ధర్మాలు చేయడం అనే విషయం మాకు తరువాత తెలిసింది. కావున మాలో అధికముగా దాన ధర్మాలు చేసిన వారే ముందుగా హుజూర్ (స)ను చేరుకున్నారు.

(సహి బుఖారి, కితాబుల్ జకాత్ సంపుటి 3, ప్రచురణ 2008, ఖాదియాన్).

జమీల్ అహ్మద్ నాసిర్, ప్రింటర్ పబ్లిషర్ గారు ఫజ్లె ఉమర్ ప్రింటింగ్ ప్రెస్ ఖాదియాన్‌లో ముద్రించి అఖ్బారె బదర్ ఖాదియాన్ కార్యాలయము నుండి ప్రచురించిరి. ప్రోపరైటర్, నిగ్రాన్ బదర్ బోర్డ్ ఖాదియాన్

# జుమా ప్రసంగము

హ॥జ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హును ప్రస్తావన కొనసాగుచున్నది. వారి రజి కాలంలో జరిగిన కొన్ని యుద్ధాలను గూర్చిన ప్రస్తావన కొనసాగుతుంది. మదాయిన్‌ల విజయాన్ని గూర్చి హ॥జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఈ విధముగా పేర్కొన్నారు. ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మదాయిన్‌ల విజయాన్ని గూర్చి ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాతో తెలుసుకొని భవిష్యవాణిని చేశారు.

మదాయిన్ యుద్ధ సమయంలో ఈరాన్ చక్రవర్తి యజ్‌దజర్ద తన సింహాసనాన్ని మరియు మదాయిన్‌ను వదిలి తన కుటుంబ సభ్యులు, సేవకులతో కలసి హుల్వాన్ వైపు పారిపోయాడు. యజ్‌దజర్ద్‌కు జలూల యుద్ధంలో ఓటమి లభించిన విషయం తెలియగానే హుల్వాన్ ను వదిలి రాయ్‌కో ప్రాంతానికి బయలు దేరాడు.

ఖుజుస్తాన్ విజయానికి చెందిన స్థితి గతులు ఈ విధముగా ఉన్నాయి. ఖుజుస్తాన్ ఈరాన్ దేశపు ఒక రాష్ట్రం. హుర్‌ముజాన్ ఇస్లాంను స్వీకరించడానికి ముందు ఈ రాష్ట్రానికే గవర్నర్‌గా కొనసాగారు. ఈ ప్రాంతాన్ని, ఈ ప్రాంతములో నివసించేవారిని ఖుజూ అని పిలుస్తారు. అనగా ఖుజుస్తాన్‌లో నివాసముండేవారని అర్థం. హవాజ్ చుట్టు ప్రక్కల ఫారిస్ మరియు బస్రా మరియు వాసిత్ మరియు సఫ్‌హాన్‌లు పర్వత ప్రాంతాల మధ్యలో ఉన్నటు వంటి ప్రాంతాలు.

ఈ ప్రస్తావన ఇంకా కొనసాగుతుంది. తర్వాత ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్. ఇప్పుడు నేను కొందరి మృతులను గురించి ప్రస్తావించ దలచితిని. అనంతరం వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును.

వీరిలో మొదటి ప్రస్తావన గౌ॥ ప్రొఫెసర్ సయ్యిదహ్ నసీమ్ సయీద్ గారు. వీరు ముహమ్మద్ సయీద్ గారి సతీమణి. పరిశోధకులైన హ॥జ్రత్ అల్‌హాజ్ హాఫిజ్ డాక్టర్ సయ్యిద్ షఫీ ఢిల్లీ గారి కుమార్తె. గత కొద్ది రోజుల క్రితం 88 సం॥ల వయసులో పాకిస్తాన్‌లో మృతి చెందారు. మరో ప్రస్తావన దావూద్ సెలేమాన్ బట్ జర్మని గారిది. వీరు 46 సం॥ల వయసులో క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిరి. మరో ప్రస్తావన జాహిదహ్ పర్వీన్ గారిది. వీరు గులాం ముస్తఫా ఈవాన్ ధపై జిల్లా సియాల్కోట్ గారి సతీమణి. 61 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి ఇన్నా ఇలైహి రాజివూన్.

**సయ్యిద్నా అమీరుల్ మోమినీన్ హ॥జ్రత్ మిర్జా మస్రూర్ అహ్మద్ ఖలీఫతుల్ మసీహుల్ ఖామిస్ అయ్యదహుల్లాహు తఆలా బినస్రిహిల్ అజీజ్ క్రీ.శ 30 జులై 2021, ( 30 వఫా 1400 హి.శ) తేదిన మస్జిద్ ముబారక్ ఇస్లామాబాద్‌లో ప్రసంగించిన జుమా ఖుత్బా.**

أَشْهَدُ أَنْ لَّا إِلٰهَ إِلَّا اللّٰهُ وَحْدَهٗ لَا شَرِيكَ لَهٗ وَأَشْهَدُ أَنَّ مُحَمَّدًا عَبْدُهٗ وَرَسُوْلُهٗ
أَمَّا بَعْدُ فَأَعُوْذُ بِاللّٰهِ مِنَ الشَّيْطٰنِ الرَّجِيْمِ - بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اَلْحَمْدُ لِلّٰهِ رَبِّ الْعَالَمِيْنَ . اَلرَّحْمٰنِ الرَّحِيْمِ . مٰلِكِ يَوْمِ الدِّيْنِ .
إِيَّاكَ نَعْبُدُ وَإِيَّاكَ نَسْتَعِيْنُ . اِهْدِنَا الصِّرَاطَ الْمُسْتَقِيْمَ .
صِرَاطَ الَّذِيْنَ اَنْعَمْتَ عَلَيْهِمْ غَيْرِ الْمَغْضُوْبِ عَلَيْهِمْ وَلَا الضَّآلِّيْنَ .

హ॥జ్రత్ ఉమర్ రజియల్లాహు తాలా అన్‌హును ప్రస్తావన కొనసాగుచున్నది. వారి రజి కాలంలో జరిగిన కొన్ని యుద్ధాలను గూర్చిన ప్రస్తావన కొనసాగుతుంది. మదాయిన్‌ల విజయాన్ని గూర్చి హ॥జ్రత్ మిర్జా బషీర్ అహ్మద్ రజి గారు సీరత్ ఖాతమున్నబియ్యీన్‌లో ఈ విధముగా పేర్కొన్నారు. ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం కాలంలో మదాయిన్‌ల విజయాన్ని గూర్చి ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం అల్లాహ్ తాలాతో తెలుసుకొని భవిష్యవాణిని చేశారు. ఈ విషయాన్ని తెల్పుచూ వ్రాసారు:

" గుంతలు త్రవ్వుచున్న తరుణంలో ఒక చోట ఒక పెద్ద బండరాయి వచ్చిపడింది. ఎంత పగలగొట్టిన అది పగలడం లేదు. ఒకవైపు చూసినచో అనుచరులు వరుసగా మూడు రోజులు ఉపవాసం ఉండడం వలన చాలా నీరసించి పోయారు. కావున వారు ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం సన్నిధికి చేరుకొని ఒక పెద్ద బండరాయి వచ్చిపడింది. ఎంత పగలగొట్టిన పగలడం లేదు అని విన్నవించుకున్నారు. హుజూర్ (స) కూడ ఆకలి వలన తమ పొట్టకు రాళ్ళను కట్టుకొని ఉన్నారు. అయినా కూడ హుజూర్ (స) వెంటనే అక్కడికి చేరుకొని ఒక పెద్ద సుత్తిని తీసుకొని అల్లాహ్ పేరును స్మరించుకుంటూ ఆ బండరాయిని కొట్టారు. సుత్తి తగలడంతోనే ఆ బండరాయి నుండి ఒక మెరుపు వచ్చింది. అందుకు హుజూర్ (స) గట్టిగా అల్లాహు అక్బర్ అని పలికారు. ఆపై నాకు సిరియా సామ్రాజ్యపు తాళం చెవులు ఇవ్వబడ్డాయి అని, దేవుని ప్రమాణం! ఇప్పుడు నా కన్నుల ముందు సిరియా యొక్క ఎర్రని కోటలు నా కన్నుల ముందు కదలాడుచున్నాయి అని తెలిపారు. ఆ దెబ్బకు ఆ బండరాయిలో కొద్ది మేరకు పగుల్లు వచ్చాయి. రెండవసారి కూడ హుజూర్ (స) అల్లాహ్ పేరును స్మరించుకుంటూ సుత్తితో బండరాయిని కొట్టగా, అప్పుడు కూడ మెరుపు వచ్చింది. అందుకు హుజూర్ (స) మరల అల్లాహ్ అక్బర్ అని గట్టిగా పలికారు. ఆపై ఇలా అన్నారు. ఈ సారి నాకు ఫారిస్ సామ్రాజ్యపు తాళం చెవులు ఇవ్వబడ్డాయి, మదాయిన్ యొక్క తెల్లటి కోటలు నా కన్నుల ముందు కదలాడుచున్నాయి అని తెలిపారు. ఈ సారి కూడ ఆ బండరాయిలో ఇంకా ఎక్కువ పగుల్లు వచ్చాయి. మూడవ సారి హుజూర్ స మరల సుత్తితో ఆ బండరాయిని కొట్టారు. ఫలితముగా మరల ఒక మెరుపు వచ్చింది. అందుకు హుజూర్ స అల్లాహ్ అక్బర్ అని గట్టిగా పలికారు. ఆపై నాకు యమన్ సామ్రాజ్యపు తాళం చెవులు ఇవ్వబడ్డాయి. దేవుని ప్రమాణం! సనాఅ కోటల ద్వారాలు నా కన్నుల ముందు కదలాడు చున్నాయి అని తెలిపారు. ఈ సారి ఆ బండరాయి పూర్తిగా పగిలిపోయింది. మరొక కథనములో ఈ విధముగా ఉన్నది. ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం ప్రతిసారి గట్టిగా అల్లాహ్ అక్బర్ అని పలికారు. ఆ తరువాత అనుచరులు ఏమి జరిగిందని అడిగితెలుసుకోగా, హుజూర్ (స) ఆ దివ్య స్వప్నంను గూర్చి తెలిపారు. ముసల్మానులు ఆ తాత్కాలిక ఆటంకం దూరము కావడంతో మరల ఎవరి పనులలో వారు లీనమైపోయారు. " అనగా బండ రాయిని పగలగొట్టు పని పూర్తి కాగానే మరల వారు గుంతలు త్రవ్వు పనిలో నిమగ్నమై పోయారు.

"ఆం హ॥జ్రత్ సల్లల్లాహు అలైహి వసల్లం చూసిన ఈ దృశ్యం దివ్య స్వప్నానికి చెందినది. మొత్తానికి ఆ ఇబ్బందికర పరిస్థితులలో కూడ అల్లాహ్ తాలా ముసల్మానులకు లభించునట్టి విజయాలను మరియు వైభోగవంతమైన కాలములను గూర్చిన దృశ్యాలను చూపించి అనుచరులలో ఒక ఆశను , ఒక నమ్మకాన్ని కల్పించడం జరిగింది. కాని బాహ్యముగా చూసుకున్నచో ఆ సంక్లిష్ట పరిస్థితులను చూసి మదీనాకు చెందిన దాంభికులు ఆయా వాగ్దానాలను గూర్చి విని ముసల్మానులు ఇంట్లో నుండి బయటికి కాలు పెట్టే పరిస్థితులలో లేరు కాని ఖైసర్ మరియు కిస్రా సామ్రాజ్యాల కలలను చూస్తున్నారు అని ఎగతాళి చేసేవారు. కాని దేవుని దృష్టిలో ఆ అనుగ్రహాలన్ని ముసల్మానుల కొరకు నిశ్చయించబడ్డాయి. కావున ఆయా వాగ్దనాలు తమ తమ కాలంలో పూర్తిగావించబడి ముసల్మానుల విశ్వాసం పటిష్టమవుటకు కారణమయ్యాయి. " (సీరత్ ఖాతమున్నబియ్యీన్, హ॥జ్రత్ సాహెబ్జాదా మిర్జా బషీర్ అహ్మద్ రజి పుట 577-578).

మదాయిన్‌ను జయించు వాగ్దానం హ్రజత్ ఉమర్ రజి ఖిలాఫత్ కాలంలో హ్రజత్ సఅద్ రజి సైన్యాధ్యక్షతన పూర్తిగావించబడింది. మదాయిన్‌ను జయించినట్లుగా ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లంకు చూపించడం జరిగింది. ఇది హ్రజత్ ఉమర్ రజి కాలంలో పూర్తిగావించబడింది. ఖాదిసియాను జయించిన తరువాత ఇస్లామీయ సైన్యం బాబుల్‌ను జయించింది. బాబుల్ ప్రస్తుత ఇరాక్ యొక్క అతి పురాతనమైన నగరం. బాబుల్‌ను జయించిన తరువాత ప్రముఖ పేరుగాంచిన నగరమైన కూసాకు చేరుకున్నారు. కూసా కూడ బాబుల్‌కు సమీపంలోనే ఉన్నటు వంటి నగరం. ఈ ప్రాంతంలో హ్రజత్ ఇబ్రాహీం అలైహిస్సలాంను నమ్రూద్ బంధించాడు. ఆ బంధించిన గది అప్పటి వరకు కూడ గుర్తుగానే ఉండిపోయింది. హ్రజత్ సఅద్ రజి ఆ ప్రాంతానికి చేరుకొని ఆ బంధించబడిన గదిని చూసి, ఖుర్ఆన్ మజీద్ యొక్క ఈ సూక్తి తిల్‌కల్ అయ్యాము నుదావిలుహా బైనన్నాసి (ఆలే ఇమ్రాన్: 141) అనగా ఈ రోజులు ఎలాంటివి అనగా, వాటిని మేము వారి మధ్యలోనే మార్పులు చేర్పులు చేస్తుంటాము. తద్వారా వారు ఉపదేశమును పాటించెదరు ను పఠించారు. కూసా నుండి ముందుకు వెళ్ళుచూ బహూర్ సీర్ పేరుగల ప్రాంతానికి చేరుకున్నారు. ఈ ప్రాంతం ఇరాక్ లోని మదాయిన్ నగరానికి దజ్‌లా అనే నదికి పశ్చిమాన ఉన్నటు వంటి ప్రాంతం. ఈ ప్రాంతంలో కిస్రా యొక్క వేట సింహం ఉండేది. హ్రజత్ సఅద్ రజి సైన్యం వారి సమీపంనకు చేరుకోగానే వారు ఆ క్రూర మృగాన్ని సైన్యంపై వదిలివేశారు. సింహం గర్జిస్తూ ఒక్కసారిగా సైన్యంపై దాడికి దిగింది. హ్రజత్ సఅద్ రజి సోదరుడు హాషిం బిన్ అబీ వఖాస్ సైన్యపు మొదటి బృందానికి నాయకుడిగా కొనసాగేవారు. కావున వారు తమ ఖడ్గముతో సింహాంపై దాఢి చేయగా అది ఒకే ఒక దాఢికి కుప్పకూలిపోయింది. ఆ తరువాత మదాయిన్ సైనికులతో యుద్ధం కూడ జరిగింది. మదాయిన్ కూడ ఇరాక్‌లోని ప్రాంతమే. దాని అసలైన చోటు ఎక్కడ ఉన్నదనగా బాగ్దాద్‌కు కొంత దూరంలో దక్షణ దిశలో దజ్‌లా నది అంచున గలదు. ఆ ప్రాంతానికి మదాయిన్ అని ఎందుకు నామకరణం చేశారనగా, ఆ ప్రాంతంలో ఒకదాని తరువాత మరొక నగరం నిర్మించబడుతూ ఉండేవి. అందుకే అరబ్‌లు ఆ ప్రాంతాన్ని మదాయిన్ అనగా అనేక నగరాల కలయికల ప్రాంతం అని పిలుచుకునేవారు. మదాయిన్‌లో కిస్రా చక్రవర్తి యొక్క రాజమందిరం ఉండేది. అక్కడే అతని తెల్లని భవనాల సముదాయాలు ఉండేవి. ముసల్మానులు మరియు మదాయిన్ నగరాల మధ్య దజ్‌లా నది ఉండేది. ఈరానీయులు నదిపై ఉన్నటు వంటి వంతెనలన్నింటిని కూలగొట్టారు. తబ్రీ చరిత్రలో ఈ విధముగా పేర్కొనబడింది. హ్రజత్ సఅద్ రజి నదిని దాటడం కోసం పెద్ద పెద్ద పడవల కోసం అన్వేషణలు ప్రారంభించారు . కాని అప్పటికే ఆ పడవలను కూడ ఈరానీయులు ఆధీన పర్చుకున్నట్లు తెలిసింది. హ్రజత్ సఅద్ రజి ముసల్మానులు ఆ నదిని దాటవలెనను బలంగా కోరుకుంటున్నప్పటికి ముసల్మానులపై ఉన్న సానుభూతి వలన వారిని ఆదేశించలేక పోవుచున్నారు. అంతేగాకుండా కొంత మంది ఆదివాసులు కూడ ఆ నదిని సులభంగా దాటు మార్గంను కూడ చూపారు. కాని హ్రజత్ సఅద్ రజి వారి సూచనలపై నడుచుకోలేదు. ఆ మధ్యలో నదిలో ఆటు పోట్లు వచ్చాయి. కాని ఒకరోజు రాత్రి కలలో ముసల్మానులు తమ గుర్రాలతో సహా నదిని దాటుచున్నట్లు హ్రజత్ సఅద్ రజికు కల వచ్చింది. నిజానికి అప్పుడు కూడ నది ఆటుపోట్లకు గురవుచున్నది. ఆ కలను ఆధారం చేసుకొని హ్రజత్ సఅద్ రజి నదిని దాటవలెనని గట్టి సంకల్పాన్ని ఏర్పార్చుకున్నారు. అందుకని హ్రజత్ సఅద్ రజి ఇలా ప్రసంగించారు: ముసల్మానులారా! శత్రువులు నదిని ఆధారము చేసుకొని దాక్కున్నారు. రండి మనం ఈ నదిని దాటి వారి వద్దకు చేరుకుందాము అని పిలుపునిస్తూ, స్వయముగా వారే ముందుగా తమ గుర్రాన్ని నదిలోకి పరుగెత్తించారు. హ్రజత్ సఅద్ రజి సైనికులు తమ నాయకుడిని అనుసరిస్తూ వారి వారి గుర్రాలను కూడ నదిలోకి పరుగెత్తించారు. ఇస్లామీయ సైన్యం నదిని దాటి ముందుకు వెళ్ళసాగింది. శత్రువు సైన్యం ఈ ఆశ్చర్యకర దృశ్యాన్ని చూసి భయంతో అరుపులు కేకలు వేస్తూ " దేవాన్ ఆమదన్‌ద్, దేవాన్ ఆమదన్‌ద్" అనగా దేవుళ్ళు వచ్చారు దేవుళ్ళు వచ్చారు అంటూ పారిపోయారు. ముసల్మానులు ఇంకా ముందుకు వెళ్ళి కిస్రా చక్రవర్తి కోటలను ఆధీన పర్చుకున్నారు. ముసల్మానులు రావడానికి ముందే కిస్రా తమ కుటుంబీకులను వేరే ప్రాంతాలకు పంపించివేశాడు. కావున ముసల్మానులు చాలా సులువుగా కోటలను జయించారు. ఈ విధముగా రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైమి వసల్లం భవిష్యవాణి పూర్తి గావించబడింది. ఈ భవిష్యవాణిని ఆం హ్రజత్ సల్లల్లాహు అలైహి వసల్లం అహ్‌జాబ్ యుద్ధం కొరకు గుంతలు త్రవ్వుచున్నప్పుడు పెద్ద బండరాయిని కొట్టినప్పుడు మెరిసిన మెరుపులో నాకు మదాయిన్ యొక్క తెల్లటి కోటలు కనిపిస్తున్నాయి అని తెలిపారు. ఆ కోటలు ఖాళిగా ఉండడాన్ని చూసి హ్రజత్ సఅద్ రజి కమ్ తరకూ మిన్ జన్నాతిన్ వ ఉయూనిన్ వ్వ జురూఇన్ వ్వ మఖామిన్ కరీమ్ వ్వ నఅమతిన్ కాను ఫీహా ఫాకిహీన కజాలిక వ అవ్‌రస్‌నాహా ఖౌమన్ ఆఖరీన్ (దుఖాన్: 26-29) అనగా ఎన్ని తోటలు, సెలయేరులను వారు వదిలి వెళ్ళిపోయారు. వ్యవసాయ భూములు, గౌరవ ప్రతిష్టలకు ప్రతీక అయినా ప్రాంతాలు, ఐశ్వర్యములతో తూలలూగు సిరి సంపదలు వదిలి వెళ్ళిపోయారు. అలాగే జరిగింది. మేము మరొక జాతిని ఆ సిరి సంపదలకు వారసులను చేశాము.

హ్రజత్ సఅద్ రజి చక్రవర్తి సంపదను, వజ్రవైడుర్యాలను ఒకచోట జమా చేయమని ఆదేశించారు. ఆ సంపదలో చక్రవర్తి గుర్తులు కూడ వేల సంఖ్యలో ఉన్నాయి. అనగా కవచాలు, ఖడ్గాలు, చురకత్తులు, కిరీటాలు, రాజ వస్త్రాలు మొ॥నవి గలవు. బంగారపు గుర్రము, దానిని వెండితో సుందరీకరించారు. చాతిపై వజ్రవైడుర్యాలు పొందుపర్చారు. అదే విధముగా వెండితో తయారు చేయించిన ఒక ఒంటె కూడ గలదు. దానిపై బంగారపు పల్లకి ఉన్నది. ఆ పల్లకిలో చాలా ఖరీదైన వజ్రవైడుర్యాలను అమర్చినారు. ఆ యుద్ధ సంపదలో బహార్ పేరు గల మంచం కూడ గలదు. దాని క్రింది భాగం బంగారముతో, దాని రెక్కలు వెండితో, ఫలములుగా వజ్రాలు తయారు చేయబడింది. ఆ సామాగ్రియంతయు ముసల్మానులు ఒకచోట ప్రోగు చేశారు. ముసల్మానులు ఎంతటి న్యాసవంతులు, సత్యవంతులనగా ఇక్కడ ముసల్మానుల న్యాసత్వం, సత్యగుణం బహిర్గతమవుతుంది. వారికి ఏది దొరికిన దానిని ఆదే విధముగా తీసుకవచ్చి అధికారికి అప్పగించారు. మొత్తానికి ఆ సామాగ్రి మొత్తం తీసుకవచ్చి ఒకచోట క్రమ పద్ధతిలో అమర్చగా ఆ ప్రాంతం చాలా దూరం వరకు తళతళ మెరిసింది. ఆ దృశ్యాన్ని చూసి హ్రజత్ సఅద్ రజికు ఆశ్చర్యమేసింది. అందుకే వారు ఇలా అన్నారు. ఈ నవరత్నాల నుండి ఏ చిన్న వస్తువును కూడ తమకోసం దాచుకోని మీరు నిశ్చయముగా ఎంతో గొప్ప న్యాసవంతులు. పద్ధతి ప్రకారం యుద్ధ సంపద పంపకాలు జరిగిన తరువాత 5వ భాగంను ఖిలాఫత్ కార్యాలయానికి పంపించారు. మంచం మరియు పూర్వపు జ్ఞానపకాలను చెక్కు చెదరకుండా అలాగే అరబ్‌కు పంపించారు. అరబ్ ప్రజలు ఈరానీయులు ఐశ్వర్యమును మరియు ముసల్మానుల విజయాలను, ఇస్లాం ప్రగతిని చూస్తూ ఆశ్చర్యపోయారు. హ్రజత్ ఉమర్ రజి సన్నిధిలో ఈ సామాగ్రిని ప్రదర్శన కోసం పర్చినప్పుడు సైనికుల న్యాసం, నిజాయితిని చూసి హ్రజత్ ఉమర్ రజి కూడ ఆశ్చర్యపోయారు. హ్రజత్ ఉమర్ రజి ఎంతో ఆశ్చర్యంతో ముసల్మాను సైనికులు ఎంతటి విశ్వాస వంతులు అని అభినందించారు. ముహల్లిమ్ అనే ఒక వ్యక్తి ఆ సమయంలో మదీనాలోనే ఉన్నాడు. అతడు ఎత్తు పొడుగులో మరియు అందముగా కూడ ఉన్నాడు. హ్రజత్ ఉమర్ రజి యువరాజు వస్త్రాలను అతనికి తొడిగించండి అని ఆదేశించారు. ఆ వస్త్రాలు, వివిధ సందర్భాలలో ధరించునవి. కావున ఆ వస్త్రాలన్నింటిని అతనికి ఒకదాని తరువాత మరొకటిగా తొడిగించడం జరిగింది. ఆ వస్త్రాల సౌంధర్యాన్ని చూసి ప్రజలు ఆశ్చర్యపోయారు. అలాగే బహార్ పేరు గల మంచాన్ని కూడ పంచిపెట్టారు. (సీరత్ అమీరుల్ మోమినీన్ ఉమర్ బిన్ ఖత్తాబ్, అస్సలాబి, పుట 413-417, దారుల్ మఅరుఫా బెహ్‌రూత్ 2007) ( అల్ ఫారూఖ్ షుబ్లి నుఉమాని, పుట 100-103, ఇదార ఇస్లామియాత్ 2004) ( తారీఖే తబ్రీ అనువాదం సంపుటి 2, భాగం 2, పుట 388, నఫీస్ అకాడమి, కరాచి 2004) ( ముఅజముల్ బల్దాన్ సంపుటి 4, పుట 553, సంపుటి 5, పుట 88-89).

ఆ తరువాత జలూలా యుద్ధం. ఈ యుద్ధం హిజ్రి 16వ సంవత్సరం జరిగింది. మదాయిన్‌ను జయించిన తరువాత ఈరానీయులు జలూలా

ప్రాంతంలో ఏకమై మరల పోరటానికి సన్నహాలు చేయసాగారు. హజ్రత్ సాఅద్ రజి హాషిం బిన్ ఉఖ్బాకు 12వేల మంది సైనికులను అప్పగించి హజ్రత్ ఉమర్‌రజి అనుమతితో ఈరానీ సైనికులతో పోరాడుటకు పంపించారు. ఇరాక్ నగరాలలో జలూల నగరం ఒకటి. ఇది బాగ్దాద్ నుండి ఖరస్తాన్‌కు వెళ్ళు మార్గ మధ్యలో ఉంటుంది. ఈ ప్రాంతంలోనే ముసల్మానులకు మరియు ఫారసీయులకు యుద్ధం జరిగింది. ముసల్మానులు ఈ ప్రాంతానికి చేరుకొని మొదట నగరాన్ని ముట్టడించారు. ఆ ముట్టడి చాలా నెలల వరకు కొనసాగింది. ఈరానీయులు సమయాన్ని చూసుకొని కోటలో నుండి బయటికి వచ్చేవారు, ముసల్మానులపై దాడులు చేసేవారు. ఇలా ఆ కొద్ది కాలంలోనే 80 సార్లు దాడులు జరిగాయి. ముసల్మానులు జలూల విజయమును గూర్చి హజ్రత్ ఉమర్ రజికు తెలుపుతూ లేఖ వ్రాసారు. దానితో పాటు హజ్రత్ ఖఅఖాఅ రజి హుల్వాన్ ప్రాంతంలో గుడారం ఏర్పాటు చేసుకున్న విషయాన్ని కూడ వ్రాసారు. అదే విధముగా అరబేతరులను అనుసరించుటకు అనుమతిని ఇవ్వాలని కూడ హజ్రత్ ఉమర్ రజిను కోరగా, అందుకు హజ్రత్ ఉమర్ రజి నిరాకరించారు. వెంబడించకూడదని ఆదేశించారు. వారి వెనకాల పరుగెత్తకండి అని ఆదేశిస్తూ మరల ఇలా తెలిపారు: ఇరాక్ మరియు ఈరాన్ పర్వతాల ప్రాంతాల మధ్య ఒక అడ్డుగోడ ఉంది. కావున ఈరానీయులు మన వైపు రారు, మనం కూడ వారి వైపు వెళ్ళకూడదని తెలిపారు. మన కోసం ఇరాక్ భూభాగపు చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి గ్రామీణా ప్రాంతాలు చాలును. ఎందుకనగా నేను యుద్ధ సంపద కంటే ముసల్మానుల యోగక్షేమాలనే ఎక్కువగా కోరుకుంటున్నాను. అంతేగాని యుద్ధ సంపదను జమా చేయాలనే కోరిక నాకు ఏ మాత్రం లేదు. ముసల్మానుల రక్షణ, వారి ప్రాణాలను కాపాడటమే నాకు చాలా ముఖ్యం అని తెలిపారు.

మరొక కథనములో ఈ విధముగా గలదు. హజ్రత్ సఅద్ రజి ఖుజాయి బిన్ అమర్ దువాలి చేతుల మీదుగా 5వ భాగంలో బంగారు, వెండి పాత్రలు, దుస్తువులు, అదే విధముగా అబూ ముఫజ్జర్ చేతుల మీదుగా ఖైదీలను పంపించారు. మరొక కథనములో 5వ భాగపు యుద్ధ సంపదను ఖుజాయి మరియు అబూ ముఫజ్జర్‌ల చేతుల మీదుగా పంపించారని గలదు. మరియు పూర్తి లెక్కలను జియాద్ బిన్ అబూ సుఫ్యాన్ ద్వారా పంపించారు. ఎందుకనగా వారే లెక్కలు వ్రాసుకునే (అకౌంటెంట్) వారు. వారు అన్ని లెక్కలను రిజిష్టర్‌లో పొందుపర్చేవారు. వీటినన్నింటిని హజ్రత్ ఉమర్ రజి సన్నిధికి చేర్చినప్పుడు జియాద్ యుద్ధ సంపదను గూర్చి హజ్రత్ ఉమర్ రజితో చర్చించారు. పూర్తి వివరాలు లెక్కలను విడమర్చి చెప్పారు. హజ్రత్ ఉమర్ రజి ఇలా తెలిపారు:నాకు చెప్పుతున్న ఈ లెక్కలను నీవు ముసల్మానుల ముందు నిలబడి చెప్పగలవా? అని అడిగారు. అందుకు జియాద్ దేవుని ప్రమాణం! నా మనస్సులో ఈ భూమండలంపై మీకంటే ఎక్కువ భయం మరెవరికి లేదు. నేను ఈ లెక్కలను మీ ముందు ప్రస్తావించినప్పుడు ఇతరుల ముందు ఎందుకు చెప్పలేను అని సమాధానం ఇచ్చారు. కావున హజ్రత్ జియాద్ రజి ప్రజల ముందు నిలబడి మొత్తం లెక్కలను వివరముగా చెప్పారు. ముసల్మానులు సాధించిన విజయాలను, పడిన కష్టాలను గూర్చి కూడ వివరించారు. ఏ విధముగా యుద్ధాలు చేస్తున్నారు, ఏ విధముగా యుద్ధ సంపదను సేకరిస్తున్నారు. ముసల్మానులు శత్రువు దేశాలలో ఇంకా ముందు వెళ్ళుటకు అనుమతిని కోరుచున్నారు అని కూడ వివరించారు. హజ్రత్ ఉమర్ రజి వారి ఉపన్యాసంను విన్న తరువాత వీరు చాలా వాకుచాతుర్యం గల ప్రసంగీకులు అని కొనియాడారు. జియాద్ మరల ఇలా తెలిపారు: మన సైన్యం తమ కృషి, పట్టుదల వలన మన భాషను వ్యాపింపజేస్తుంది.

మరొక కథనములో ఈ విధముగా గలదు: హజ్రత్ ఉమర్ రజి సన్నిధిలో 5వ భాగాన్ని సమర్పించినప్పుడు వారు రజి ఇలా అన్నారు. ఇది ఎంత అధిక యుద్ధ సంపద అనగా ఈ సంపద ఎవరి ఇంట్లోను దాచిపెట్టలేము. కావున నేను దీనిని వెంటనే పంచిపెట్టుతాను. హజ్రత్ అబ్దుర్రహ్మాన్‌బిన్ ఔఫ్ రజి మరియు అబ్దుల్లాహ్ బిన్ అర్కమ్ రాత్రియంతయు మస్జిద్ ప్రాంగణంలో ఆ సంపధకు కావాలి కాసారు. ఉదయం కాగానే హజ్రత్ ఉమర్ రజి ప్రజలతో కలసి మస్జిద్‌కు వచ్చారు. ఆపై యుద్ధ సంపధపై నుండి గుడ్డను తీసిచూడగా, వారు రజి రకరకాల వజ్రవైఢుర్యాలు, ఆభరణాలను చూసి రోధించసాగారు. హజ్రత్ అబ్దుర్రహ్మాన్ రజి హజ్రత్ ఉమర్‌రజితో ఇలా విన్నవించుకున్నారు. ఓ అమీరుల్ మోమినీన్! మీరు ఎందుకు ఏడుస్తున్నారు?. దేవుని ప్రమాణం! ఇది కృతజ్ఞతలు తెల్పు సమయం. అందుకు హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. అల్లాహ్ ప్రమాణం! నన్ను ఈ సంపదయే ఏడిపిస్తుంది. అల్లాహ్ ప్రమాణం! అల్లాహ్ తాలా ఏ జాతికైతే ఈ సంపదను అనుగ్రహించునో ఆ జాతి వారిలో పరస్పరం అసూయ, ఈర్ష్యలు పెరిగిపోతుంటాయి. ఈ ఆలోచనయే నన్ను ఏడిపిస్తుంది. అనగా ఈ సంపద మీ వద్దకు వస్తుంది. ఈ సంపద వలన మీరు పరస్పరం సోదరభావంను పెంచుకోకుండా ఎక్కడ ఈర్ష్య, అసూయలను పెంచుకకుంటారో అని బాధ వేస్తుంది. ఏ జాతిలో పరస్పరం ఈర్ష్య, అసూయలు పెరిగిపోతాయో ఆ జాతిలో పరస్పరం తగాదలు కొనసాగుతుంటాయి. (తారీఖే తబ్రీ, సంపుటి 2, పుట 468-471, దారుత్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2012) ( సీరత్ అమీరుల్ మోమినీన్ ఉమర్ బిన్ ఖత్తాబ్ అస్సలాబి, పుట 420, 421, దారుల్ మఅరుఫ బెహ్‌రూత్ 2007) ( అల్ ఫారూఖ్ షిబ్లి నుఅమాని, పుట 104, ఇదారాహ్ ఇస్లామియాత్ 2004).

ఇది చాలా అర్థం చేసుకోవలసిన విషయం. హజ్రత్ ఉమర్ రజి తెల్పినట్టి ఈ విషయంను నేడు మనం చూస్తూనే ఉన్నాము. ముసల్మానులకు సంపద రావడంతో ఈర్ష్య, అసూయలతో నిండిపోయారు. ఎవరి వద్దనైతే పెట్రోల్ సంపద ఉన్నదో మరెవరి వద్దనైతే ఇతర మరేదైన సంపద ఉన్నచో వారు పరస్పరం ఈర్ష్య, అసూయలలో పెరిగి పోతున్నారు. ధార్మికత రోజు రోజుకు తగ్గిపోతుంది.

మదాయిన్ యుద్ధ సమయంలో ఈరాన్ చక్రవర్తి యజ్‌దజర్‌ద తన సింహాసనాన్ని మరియు మదాయిన్‌ను వదిలి తన కుటుంబ సభ్యులు, సేవకులతో కలసి హుల్వాన్ వైపు పారిపోయాడు. యజ్‌దజర్‌ద్‌కు జలూల యుద్ధంలో ఓటమి లభించిన విషయం తెలియగానే హుల్వాన్ ను వదిలి రాయ్‌కో ప్రాంతానికి బయలు దేరాడు. ఆపై ప్రముఖ నాయకులైన ఖుస్‌రూ మరియు షనూమ్‌లతో పాటు మరి కొందరుసైనికులను హుల్వాన్ రక్షించడం కోసం వదిలి పెట్టారు. మరి కొన్ని సైనిక బృందాలను కూడ వారి వద్ద వదిలి పెట్టారు. హజ్రత్ సఅద్ రజి స్వయముగా జలూలాలో ఉండిపోయారు. ఖఅఖఅను హుల్వాన్ వైపు పంపించారు. ఖఅఖఅ అఖ్బర్ షీరీన్ సమీపంనకు చేరుకొని హుల్వాన్ నుండి మూడు కిలోమీటర్ల దూరంలో ఉన్నటు వంటి ఖుస్‌రు వ షనూమ్ స్వయముగా ముందుకు చేరుకొని దాడి చేశారు. కాని ఓటమిని చవి చూసి పారిపోయారు. ఖఅఖఅ హుల్వాన్‌కు చేరుకొని అక్కడే బస చేశారు. నలువైపుల శాంతి సందేశాన్ని పంపించారు. చుట్టు ప్రక్కల ఉన్న నాయకులు ఒక్కొక్కరుగా వచ్చి జిజాను చెల్లించుటకు అంగీకరించేవారు. ఆపై ఇస్లాంకు సహకరించేవారు. (అల్ ఫారూఖ్, షుబ్లి నుఅమాని, పుట 106, మక్తబ అల్ హర్మయిన్ ఉర్దూ బాజార్, లాహోర్ హిజ్రి 1437) (అల్ అఖ్‌బార్ అత్తవాల్ పుఖఅతుల్ ఖాసియా పుట 183, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001).

మసబజాన్‌ను ఏ విధముగా జయించారు? అనే విషయాన్ని గూర్చి హజ్రత్ హాషిమ్ బిన్ ఉత్బా రజి జలూలా యుద్ధంలో సైన్యానికి అమీర్‌గా కొనసాగినారు. వారు తిరిగి మదాయిన్‌కు వచ్చారు. హజ్రత్ సఅద్ రజి కూడ అప్పటికి మదాయిన్‌లోనే బస చేసియున్నారు. ఆ సమయంలోనే ఒక ఈరాని సైన్యం ఆజిన్ బిన్ హుర్‌ముజా మరియు అతని నాయకత్వంలో ముసల్మానులతో తలపడుటకు మైదాన ప్రాంతాల వైపు ముందుకు వచ్చారు. హజ్రత్ సఅద్ రజి ఈ నివేధకను హజ్రత్ ఉమర్ రజికు పంపించారు. హజ్రత్ ఉమర్ రజి జిరార్ బిన్ ఖత్తాబ్ నాయకత్వంలో ఒక సైన్యాన్ని శత్రువులను ఎదురించుటకు పంపించుము. ఆ సైన్యపు ప్రతి పటాలపు అధికారమును ఇబ్నే హుజైల్‌కు అప్పగించుము. అదే విధముగా అబ్దుల్లాహ్ బిన్ వహబ్ రాస్బి మరియు ముజారిబ్ బిన్ ఫులాన ఇజ్‌లీ ప్రక్క సైన్యపు నాయకులుగా వ్యవహరించెదరు అని తెలిపారు. ఇస్లామీయ సైన్యం ఈరానీ సైన్యంతో పోరాడుటకు ముందుకు కదిలినది. మసబజాన్ మైదాన ప్రాంతంలో ఇరు సైన్యాలు ఎదురెదురు పడ్డాయి. హందఫ్ ప్రాంతంలో యుద్ధం జరిగింది.

ఆ యుద్ధంలో ఈరానీయులకు ఓటమి లభించింది. ముసల్మానులు ముందుకు వెళ్ళి మసబజాన్ నగరాన్ని ఆధీన పర్చుకున్నారు. నగరవాసులు నగరాన్ని వీడి పారిపోయారు. కాని జిరార్ బిన్ ఖత్తాబ్ మీరు మీ నగరంలో శాంతియుత ముగా ఉండవచ్చునని పిలుపునిచ్చారు. కావున వారు ఆ పిలుపు ను స్వీకరిస్తూ తమ తమ గృహాలలో మరల నివాసంను కొనసాగించారు. (తబ్రీ సంపుటి 2, పుట 475, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1987).

బిలాజరి, మసబజాన్ విజయాన్ని గూర్చిన అనేక కథనాలను సేకరించారు. ఒక కథనములో ఈ విధముగా ఉన్నది. అబూ మూసా అష్రీ రజి నుహావింద్ యుద్ధం నుండి తిరిగి వస్తూఈ నగరాన్ని ఎలాంటి యుద్ధం చేయకుండానే జయించారు. (తారీఖే ఇస్లాం, బ ఎహ్డ్ హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్హు ముకర్రం మీర్ మహమూద్ అహ్మద్ నాసిర్ గారు పుట 120) ( ఫతహుల్ బల్దాన్ అల్లామా బిలాజరి పుట 185, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2000).

ఖుజుస్తాన్ విజయానికి చెందిన స్థితి గతులు ఈ విధముగా ఉన్నాయి. ఖుజుస్తాన్ ఈరాన్ దేశపు ఒక రాష్ట్రం. హుర్ముజాన్ ఇస్లాంను స్వీకరించడానికి ముందు ఈ రాష్ట్రానికే గవర్నర్‌గా కొనసాగారు. ఈ ప్రాంతాన్ని, ఈ ప్రాంతములో నివసించేవారిని ఖుజూ అని పిలుస్తారు. అనగా ఖుజుస్తాన్‌లో నివాసముండేవారని అర్థం. హవాజ్ చుట్టు ప్రక్కల ఫారిస్ మరియు బస్రా మరియు వాసిత్ మరియు సఫ్హాన్‌లు పర్వత ప్రాంతాల మధ్యలో ఉన్నటు వంటి ప్రాంతాలు.

హిజ్రి 14వ సంవత్సరములో హజ్రత్ ఉమర్ రజి సైనిక ప్రయోజనాల కోసం ఇరాక్‌లో మరొక సైనిక స్థావరాన్ని ఏర్పాటు చేశారు. అందుకోసం ఉత్బా బిన్ ఘజ్వాన్ నాయకత్వంలో ఒక చిన్న సైన్యాన్ని ఆ ప్రాంతానికి పంపించారు. అక్కడ ముందుగా బస్రా నగరాన్ని ఒక సైనిక స్థావరంగా ఏర్పాటు చేశారు. ఈ సైన్యం చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి శత్రువు ప్రాంతాలను జయించడమే గాకుండా చుట్టు ప్రక్కల ఉన్నటు వంటి ఈరానీ సైన్యం పెద్ద పెద్ద యుద్ధాలలో, చిన్న చిన్న యుద్ధాలలో ఓటమిని చవిచూస్తున్నందున వారికి సహాయముగా ఇతర ఈరానీ సైన్యం రాకుండా అడ్డుకోవడానికి కూడ ఉపయోగపడసాగింది. సైనిక పటాలమును ఇక్కడ ఏర్పాటు చేయడానికి గల ముఖ్యకారణము కూడ ఇదే అనిపిస్తుంది. ఈరానీ సైన్యం తమవారికి సహాయం అందించకుండా, ముసల్మానులపై దాధులు చేయకుండా అడ్డుకోవడానికి ఏర్పాటు చేయడమైనది. ఈ సైన్యపు నాయకుడు హజ్ చేసి, హజ్రత్ ఉమర్ రజి కలవడం కోసం హిజాజ్‌కు వెళ్ళారు. హజ్రత్ ఉమర్ రజి వారి ఈ ప్రయాణం వలన హజ్రత్ ముఘీరహ్ బిన్ షుఐబా రజికు సైనిక బాధ్యతలను అప్పగించారు. హజ్రత్ ముఘైరహ్ బిన్ షుఐబా రజి పై ఒక అమర్యాధ నేరం మోపినప్పుడు వారిని ప్రశ్నించడం కోసం హజ్రత్ ఉమర్ రజి వారిని ఆ బాధ్యతల నుండి తప్పించి మదీనాకు పిలిపించారు. ఆ సమయంలో హజ్రత్ అబూ మూసా అష్రీ రజికు సైనిక బాధ్యతలను అప్పగించడం జరిగింది. మొత్తానికి వాస్తవాలను పరీక్షించి చూడగా, హజ్రత్ ముఘైరహ్ రజిపై మోపబడిన ఆరోపణలు తప్పుడు ఆరోపణలని తెలిపోయింది. (తారీఖే తిబ్రి, సంపుటి 2, పుట 438-442, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1987) (ప్రాంగ్ సీరత్ పుట 116, జవార్ అకాడమి కరాచి 2003) ( ముఅజముల్ బల్దాన్ సంపుటి 2, పుట 259-260).

కథనాలు భిన్నముగా ఉన్నాయి. 16వ హిజ్రి లేదా 17వ హిజ్రిలో ఇస్లామీయ సైన్యం చాలా అధికముగా యుద్ధాలు చేసింది. ఆ సమయంలో యుద్ధ కార్యక్రమాలు కూడ చాలా ఎక్కువగా పెరిగిపోయాయి. ముసల్మానులు ఖుజస్తాన్ యొక్క ప్రముఖ నగరమైన అహవాజ్‌ను వశపర్చుకున్నారు. తబ్రీ చరిత్ర కారుడు 17వ హిజ్రి సంఘటనలలో ఈ విషయాన్ని తెల్పినాడు. కాని మరికొన్ని కథనాల దృష్ట్యా చూసినచో ఈ విజయం 16వ హిజ్రిలో జరిగినట్లు తెలుస్తుంది. ఈ విజయాన్ని గూర్చి వారు ఇలా తెలిపారు. ఆ సమయంలో సైన్యాధ్యక్ష బాధ్యతలు ఉత్బా బిన్ ఘజ్వాన్‌యే చేపట్టుచున్నారు. హజ్రత్ ఉత్బా బిన్ ఘజ్వాన్ తిరిగి వెళ్ళిన తరువాత హజ్రత్ ముఘీరహ్ బిన్ షుఐబా రజి హజ్రత్ అబూ మూసా అష్రీ రజి నాయకత్వంలో యుద్ధాలు జరిగినాయి. హజ్రత్ ముఘీరహ్ అహ్వాజ్‌ను జయించినట్లు వ్రాసారు. అహ్వాజ్ నాయకుడు బేహ్రూజ్ అనే వ్యక్తి ముందుగా యుద్ధం చేశాడు, ఆ తరువాత ఒప్పందం చేసుకున్నాడు. కొంత కాలం తరువాత హజ్రత్ ముఘీరహ్ రజి స్థానంలో అబూ మూసా అష్రీ రజి బస్రా ప్రాంతాలకు ఇస్లామీయ సైన్యానికి అమీర్‌గా నియమించబడినప్పుడు బేహ్రూజ్ నాయకుడు వాగ్దాన భంగానికి పాల్పడుచూ తిరుగుబాటు చేశాడు. అందుకు హజ్రత్ అబూ మూసా అష్రీ రజి ఎదురు దాడికి దిగారు. యుద్ధం తరువాత నగరాన్ని జయించారు. ఈ ఘటన హిజ్రి 17 సంవత్సరములో జరిగింది.

అహ్వాజ్ యుద్ధంలో ఇస్లామీయ సైన్యం చాలా మందిని బంధీలుగా పట్టుకొని బానిసలుగా తీసుకవచ్చింది. కాని హజ్రత్ ఉమర్ రజి ఆదేశాను సారం అందరిని వదిలి వేశారు. ఎవరు కూడ బానిసలుగా జీవించకూడదని తెలిపారు. ఖైదీలందరిని వదిలివేయడం జరిగింది. వారికి స్వతంత్రమును ప్రసాదించడం జరిగింది. తబ్రీలో ఈ విధముగా గలదు. ఆ ప్రాంతంలో ఈరానీయుల సైన్యం రెండు మార్గల ద్వారా పదే పదే ముసల్మానులపై దాధులు చేసేది. ఆ రెండు మార్గాలు అనగా నహ్ర్ యిత్రా, యావర్ మనాజిర్ ప్రాంతాలలో తనిఖీలు నిర్వహించారు. ఇవి ఈరానీయుల కేంద్రాలు. ఈ రెండు మార్గాలను ముసల్మానులు ఆధినపర్చుకున్నారు. అనేక చోట్ల మనకు కనిపించు విషయమేమనగా, ఎక్కడైతే ముసల్మానులను ఇబ్బందులకు గురి చేసేవారో, ఎక్కడైతే పదే పదే దాడులు చేసేవారో ఆయా ప్రాంతాలపైనే ముసల్మానులు యుద్ధాలు చేసేవారు. ఆయా ప్రాంతాలను ఆధీనపర్చుకునేవారు. ఈ క్రమంలోనే బలాజరి ఇలా వ్రాసారు: అబూ మూసా అష్రీ రజి నెహ్ర్ యిత్రాను అహ్వాజ్‌తో పాటు జయించారు. అహ్వాజ్ ప్రాంతాన్ని జయించిన తరువాతయే వారు ఇతర ప్రాంతాలు అనగా మనాజిర్ వైపు ముందడుగు వేశారు. ఆ తరువాత నగరాన్ని కట్టడి చేయడం వలన యుద్ధం జోరుగా కొనసాగింది. ఈ కట్టడి సమయంలోనే ఒకరోజు ఒక ముసల్మాను ధైర్యశాలి ముహాజిర్‌కు చెందిన జియాద్ ఉపవాసంను పాటిస్తూ తన ప్రాణాలను దైవ మార్గంలో అర్పించుటకు శత్రువులతో పోరాడుటకు ముందుకు వెళ్ళాడు. ముహాజిర్ల సోదరుడు రబీ ఈ విషయాన్ని సైన్యాధ్యక్షుడైన అబూ మూసా రజికు తెలిపారు. ముహాజిర్లు ఉపవాసంను పాటిస్తూ మైదానంలోకి వెళ్ళు చున్నారని తెలిపారు. అందుకు అబూమూసా ప్రకటన చేయించారు. ఎవరైతే ఉపవాస వ్రతాన్ని పాటిస్తున్నారో వారు ఉపవాసంను వీడండి లేదా యుద్ధంలో నైన పాల్గొనకండి. ఈ ప్రకటనను విన్న తరువాత ముహాజిర్లు మంచినీటితో ఉపవాసంను వీడారు. ఆపై ఇలా అన్నారు. అమీర్ ఆదేశానుసారం మేము ఇలా చేస్తున్నాము. వాస్తవానికి మాకు దాహమే వేయడం లేదు. ఆ తరువాత వారు ఆయుధాలను చేతపట్టుకొని శత్రువులతో పోరాడుతూ వీరమరణంను పొందారు. నగరవాసులు వారి తలలను కోసి కోట పై గల బురుజుకు వేలాడ దీసారు. కట్టడి సమయం రోజు రోజుకు పెరిగిపోతున్నది. అబూ మూసా రజి ను బహుశా హజ్రత్ ఉమర్‌రజి ఆదేశానుసారం సైన్యపు ఒక భాగాన్ని ముహాజిర్ సోదరుడైన రబీ నాయకత్వంలో మనాజిర్‌ను కట్టడి చేయుటకు పంపించారు. ఆపై స్వయముగా వారు కూడ సూస్కి నగరం వైపు వెళ్ళారు. అటువైపు రబీ పోరాడుతూ పోరాడుతూ మొత్తానికి ఆ నగరాన్ని జయించారు. చాలా మందిని ఖైదీలుగా పట్టుకున్నారు. కాని హజ్రత్ ఉమర్ రజి ఆదేశాను సారం ఇక్కడ కూడ ఖైదీలను విడిచిపెట్టడం జరిగింది. హజ్రత్ అబూ మూసా రజి సూస్కి నగరం వైపు ముందుకు కొనసాగుతూ వెళ్ళారు. నగర వాసులు ముందుగా పోరాటం చేశారు, ఆ తరువాత నగరంలో బంధి అయి కూర్చున్నారు. కాని అహార ధాన్యముల కొరత వలన త్వరగానే ఓటమిని అంగీకరించారు.

ఈ విజయోత్సవ ఘటనలను గూర్చి మీర్ మహ్మూద్ అహ్మద్ గారు తమ వ్యాసంలో తమ అన్వేషణను పేర్కొంటూ తమ అభిప్రాయాన్ని తెలియ జేశారు. తబ్రీ మరియు బలాజిర్‌లో అనేక భేదాభిప్రాయాలు ఉన్నాయి. ఇందుకు కారణంను చూసినచో ఆ ప్రాంతంలో ఈరానీయులు వాగ్దాన భంగం చేసి తిరుగుబాటు చేసినప్పుడు ఇస్లామీయ సైన్యం రెండవ సారి కూడ వారితో యుద్ధం చేసింది. కావున రెండవ సారి చేసి యుద్ధాల వివరములు, మొదటి సారి జయించిన వివరములు కలసిపోవడం వలన ఈ భేదాభిప్రాయాలు

ఏర్పడవచ్చును. (వ్యాసం: తారీఖే ఇస్లాం, బ ఎహ్ద్ హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్హు ముకర్రం సయ్యద్ మీర్ మహ్మూద్ అహ్మద్ నాసిర్ గారు పుట 124-127) (తబ్రీ సంపుటి 2, పుట494, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 1987) (ఫతహుల్ బల్దాన్ పుట 225-226)

విజయాలు మరియు తరువాత శాంతిని నెలకొల్పడం కోసం చేసిన యుద్ధాలు కలిసిపోయాయి. మొత్తానికి ఇది వారి అభిప్రాయం.

రామహుర్ముజ్ మరియు తుస్తుర్ యుద్ధాలు: ఈరాన్ చక్రవర్తి యజ్దజర్ద్ జలూలా యుద్ధం తరువాత రాయే ప్రాంతం నుండి ప్రయాణిస్తూ ఇస్తఖర్ చేరుకున్నాడు. ఈ ఇస్తఖర్ కూడ ఒక ప్రాంతం పేరు. అప్పటికి అతడు ఇంకా ఓటమిని అంగీకరించలేదు. అందుకే ముసల్మానులతో పోరాడుటకు ఈరానీయులలో పౌరుషాన్ని నింపుచున్నాడు. ముసల్మానులు జయించిన ఖూజస్తాన్ ప్రాంతాలను తిరిగి కైవసం చేసుకోవడం కోసం మరియు ముసల్మానులను ఎదురించడం కోసం సైనిక సహాయాన్ని పంపుటకు అన్ని రకాలుగా ప్రయత్నిస్తున్నాడు. ఈ ప్రాంతంలో యుద్ధం జరుగడానికి గల మరో కారణమేమనగా, హుర్ముజాన్ ముసల్మానులకు వ్యతిరేకముగా యుద్ధమునకు సిద్ధముగా ఉన్నాడు. హుర్ముజ్ ఖాదిసియా యుద్ధంలో పాల్గొన్నాడు. అక్కడ ఓటమిని చవి చూసి తన ప్రాంతానికి పారిపోయి వచ్చాడు. ఇక్కడికి చేరుకొని ముసల్మానులపై పదే పదే దాఢులు చేయడం ప్రారంభించాడు.

(తరీఖే ఇస్లాం బ ఎహ్దే హజ్రత్ ఉమర్ రజియల్లాహ్ అన్ము ముకర్రం సయ్యద్ మీర్ మహమూద్ అహ్మద్ నాసిర్ గారు పుట 127-128) ( తారీఖే తబ్రీ సంపుటి 2, పుట 473, 494, దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్రూత్ 2012).

జలూలాలో ముసల్మానులు విజయం పొందిన తరువాత ఈరానీయులు హుర్ముజాన్ నాయకత్వంలో రామహుర్ముజాలో ఏకమైయ్యారు. ఈ రామహుర్ముజా ఖుజస్తాన్ నగరానికి సమీపంలో ఉన్నటు వంటి ప్రముఖ నగరం. హజ్రత్ సాఅద్ బిన్ అబీ వఖాస్ రజి హజ్రత్ ఉమర్ రజి ఆదేశాను సారం నుఅమాన్ బిన్ ముఖర్రన్ను సైన్యాధ్యక్షుడిగా నియమించి కూఫాకు సాగనంపారు. హజ్రత్ అబూ మూసా అష్రీ రజిను బస్రా నుండి బయలుదేమని ఆదేశించారు. ఈ రెండు సైన్యాలు ఏకమైనప్పుడు అబూ సబ్రా బిన్ రుహుం ఆ సైన్యం మొత్తానికి నాయకత్వంను వహిస్తారని ఆదేశించారు. నుఅమాన్ బిన్ ముకర్రన్ సైన్యం ను గూర్చి హుర్ముజ్కు తెలియగానే ఆ సైన్యాన్ని ఎదురించాడు. ఇరు పక్షాల మధ్య భీకర యుద్ధం జరిగింది. ఆ యుద్ధంలో కూడ హుర్ముజ్ ఓడిపోయి తుస్తర్ ప్రాంతం వైపు పారిపోయాడు. తుస్తర్ కూడ ఖుజస్తాన్ నుండి ఒక రోజు దూరంలో ఉన్నటువంటి ఒక నగరం. ఆ నగరంలో తల దాచుకున్నాడు. హజ్రత్ అబూ సబ్రా రజి నాయకత్వంలో ఇస్లామీయ సైన్యం ఆ నగరాన్ని చుట్టు ముట్టింది. ఈ కట్టడి కొన్ని నెలల వరకు కొనసాగింది. ఈరానీ సైన్యం పదే పదే బయటికి వచ్చి దాఢులు చేసి, తిరిగి కోటలోకి వెళ్ళి ద్వారాలు మూసివేసుకునేది. అలా ఈ ముట్టడి కాలంలోనే 80 దాడులు జరిగాయి. చివరి యుద్ధంలో ముసల్మానులు చాలా బలంగా యుద్ధం చేశారు. ముసల్మానులు బలంగా యుద్ధం చేయడంతో ఇద్దరు ఫారసీయులు నగరానికి మంచినీటిని అందించు మార్గము ద్వారా కోటలోకి ప్రవేశించి కోటను జయించవచ్చునని తెలిపారు. అలా ముసల్మానులు కోటలోకి ప్రవేశించారు.

ఈ విషయాన్ని వివరముగా తెల్పుచూ అత్తివాల్ పత్రిక రచయిత అబూ హనీఫా దీనవరి గారు ఇలా వ్రాసారు: ముసల్మానులు కట్టడి చేసి చాలా కాలం అవుతుంది. ఒక రాత్రి ఆ నగరపు ఒక గొప్ప వ్యక్తి హజ్రత్ అబూ మూసా అష్రి రజి వద్దకు వచ్చి తన కుటుంబ సభ్యులు మరియు ధనమునకు అభయాన్ని తీసుకున్న తరువాత ఆ నగరాన్ని జయించు మార్గాన్ని చూపుతానని తెల్పినాడు. అందుకు హజ్రత్ అబూ మూసా అష్రీ రజి అతనికి అభయాన్ని ఇచ్చారు. ఫతహుల్ బల్దాన్ ఆ వ్యక్తి ఇస్లాంను స్వీకరించినట్లుగా కూడ లిఖించారు. ఆ వ్యక్తి హజ్రత్ అబూ మూసా అష్రీ రజి తో ఇలా అన్నాడు. నాతో పాటు ఒక వ్యక్తిని పంపించండి, నేను అతనికి ఆ మార్గాన్ని చూపిస్తాను. అనగా ముసల్మానులు ఏ విధముగా కోటలోకి ప్రవేశించవచ్చునో దారిని చూపుతాను. హజ్రత్ అబూ మూసా అష్రీ రజి బనూ షైబాన్ తెగకు చెందిన అష్రస్ బిన్ ఔఫ్ను ఆ వ్యక్తికి తోడుగా పంపించారు. వారు ఇరువురు ఒక చిన్న పాటి కాలువ ద్వారా ప్రయాణిస్తూ ఒక సొరంగం ద్వారా కోటలోకి ప్రవేశించారు. అతడు అషరస్ బిన్ ఔఫ్కు ఒక దుప్పటి కప్పినాడు. ఆపై నీవు నా వెనకాల నా సేవకుని వలే రమ్ము అని సూచించాడు. అతడు వారిని తన వెంట నగరం మొత్తాన్ని తిరిగి చూపించాడు. ఆ తరువాత అతడు నగరపు ప్రధాన ద్వారము వద్దకు తీసుకవెళ్ళి చూపించాడు. అక్కడ కాపాల దారులు ఉన్నారు. ఆ తరువాత వారు హుర్ముజాన్ వద్దకు చేరుకున్నారు. ఆ సమయంలో హుర్ముజాన్ తన భవనపు ప్రాంగణంలో సమావేశాన్ని నిర్వహిస్తున్నాడు. అవన్నియు చూపించిన తరువాత మరల ఆ వ్యక్తి ఆ అష్రస్ బిన్ ఔఫ్ను ఆ మార్గం ద్వారానే తిరిగి బయటికి పంపించాడు. అష్రస్ బిన్ ఔఫ్ తిరిగి చేరుకున్న తరువాత హజ్రత్ అబూ మూసా అష్రీ రజికు మొత్తం వివరాలను తెలిపారు. అష్రస్ బిన్ ఔఫ్ ఇలా తెలిపారు, మీరు నాతో 200ల మంది యుద్ధ వీరులను పంపించండి. మేము కాపలా దారులను హతమార్చి కోట తలుపులు తెరుస్తాము. అలా మీరు బయటి నుండి ఆ తలుపు గుండా లోనికి ప్రవేశించి మాతో కలవండి. ఆ విధముగా అష్రస్ బిన్ ఔఫ్ ఆ రహస్య మార్గం ద్వారా కోటలోకి ప్రవేశించారు. కాపలా దారులను హతమార్చి కోట తలుపులు తెరిచారు. ఇస్లామీయ సైన్యం అల్లాహ్ అక్బర్ నినాదంను గట్టిగా నినాదిస్తూ కోటలోకి ప్రవేశించారు. ఆ నినాదాలను విన్న హుర్ముజాన్ తన కోటవైపు పరుగులు తీశాడు. అది కూడ ఆ నగరంలోనే ఉన్నది. ముసల్మానులు ఆ కోటను చుట్టు ముట్టారు. హుర్ముజాన్ పై నుండి చూస్తూ ఇలా అన్నాడు. నా తొట్టెలో 100 బాణాలు ఉన్నాయి. వాటిలో ఒక్కటి మిగిలి ఉన్నా కూడ ఎవరు కూడ నా దరికి చేరలేరు. ఆ తరువాత ఒకవేళ నేను పట్టుబడినచో నా పట్టుబడి తరువాత ఎం జరుగుతుందో ఏమో? అని ఇస్లామీయ సైన్యంతో అన్నాడు. అందుకు ముసల్మానులు నీవు ఏమి కోరుకుంటున్నావు? అని అడిగారు. అందుకు అతడు నా వ్యవహారము హజ్రత్ ఉమర్ రజికు అప్పగిస్తామని ఒప్పుకున్నచో నేను లొంగిపోతాను అని తెలిపాడు. ఆ తరువాత హుర్ముజాన్ తానంతట తానే ముసల్మానుల ముందు లొంగిపోయాడు. హజ్రత్ అబూ మూసా అష్రీ రజి హుర్ముజాన్ను హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజి మరియు హజ్రత్ అహ్నఫ్ బిన్ ఖైస్ల పర్యవేక్షణలో హజ్రత్ ఉమర్ రజి వద్దకు మదీనాకు పంపించారు. వీరు మదీనా చేరుకున్న తరువాత వీరు హుర్ముజాన్కు అతని పట్టు వస్త్రాలు తొడిగించారు. ఆ వస్త్రాలపై బంగారపు చేతి పని కూడ చేయబడి యున్నది. ఖైదీ అయినప్పటికి అతనికి ఆ దుస్తువులను తొడిగించారు. చాలా ఖరీదైన మరియు రాజసం ఉట్టిపడేలా ఉన్నటు వంటి దుస్తువులు అవి. అతని తలపై వజ్రాలతో పొదిగిన కిరీటంను పెట్టారు. తద్వారా హజ్రత్ ఉమర్ రజి మరియు ముసల్మానులు అతని అసలైన రాజసం చూడాలని భావించారు. ఇంత గొప్ప రాజును మేము ఓడించాము అని తెల్పుటకు అలా చేశారు. ఆ తరువాత అతడు హజ్రత్ ఉమర్ రజిను గూర్చి అడిగి తెలుసుగా హజ్రత్ ఉమర్ రజి మస్జిద్లో ఉన్నారని చెప్పడం జరిగింది. అతడు మస్జిద్కు చేరుకునేసరికి హజ్రత్ ఉమర్ రజి తమ తలపాగాపై తల పెట్టుకొని మస్జిద్లో విశ్రాంతి తీసుకుంటున్నారు. హుర్ముజాన్ ఉమర్ ఎక్కడ ఉన్నారు? అని మరల అడిగాడు. అందుకు ముసల్మానులు మస్జిద్లో పడుకున్నారు చూడుము అని సమాధానం ఇచ్చారు. ఆ సమయంలో మస్జిద్లో వారు తప్ప మరెవరు లేరు. హుర్ముజాన్ మరల వారి కాపలా దారులు, సేవకులు ఎక్కడా ఉన్నారు? అని అడిగాడు. అందుకు ముసల్మానులు వారికి కాపలా దారులు, సేవకులు, లేఖకులు, వ్యావహారాలను చూసుకొను వంటి ఎవరి అవసరం లేదు అని తెలిపారు. అందుకు హుర్ముజాన్ ఉద్దేశరహితముగానే వీరు తప్పకుండా దైవ ప్రవక్త అని అర్థమవుతుంది అని అన్నాడు. అందుకు ముసల్మానులు వారు దైవ ప్రవక్త కాదు కాని దైవ ప్రవక్తల అనుసరణను తప్పకుండా అనుసరిస్తారు అని తెలిపారు. ప్రజల మాటల విని హజ్రత్ ఉమర్ రజి మేల్కొన్నారు. హజ్రత్ ఉమర్ రజి హుర్ముజాన్ ఇతడేనా? అని అడిగారు. అందుకు ముసల్మానులు అవును అని సమాధానం ఇచ్చారు. హజ్రత్ ఉమర్ రజి అతనిని అతని దుస్తువులను శ్రద్ధతో చూసి నేను నరకం

నుండి కాపాడమని అల్లాహ్‌ను వేడుకుంటున్నాను, అల్లాహ్ సహాయాన్ని కోరుకుంటున్నాను అని అన్నారు. బృంధ సభ్యులు ఇతడే హుర్‌మూజాన్ మీరు ఇతనితో మాట్లాడండి అని అన్నారు. అందుకు హజ్రత్ ఉమర్ రజి అతడు ఈ మెరుపు వన్నెల వస్త్రాలను వీడనంత వరకు నేను అతనితో ఏ మాత్రం మాట్లాడను అని అన్నారు. అప్పుడు అతడి రాజస వస్త్రములను, వజ్ర వైఢూర్య కిరీటంను తీసి ప్రక్కన పెట్టడం జరిగింది. హుర్‌ముజాన్‌తో సంభాషణల పరంపర ప్రారంభమైనది. హజ్రత్ ఉమర్ రజి వాగ్ధాన భగం మరియు మోసం చేయడం వలన ఫలితాన్ని చూశావా? అని అడిగారు. ఇప్పుడు జరిగిన యుద్ధం, జరుగుచున్న యుద్ధం కూడ అతడు వాగ్ధానం భంగం చేసినందుకే, మోసం చేసినందుకు జరుగుతుంది. అంతదుకు అతడు మూర్ఖత్వపు కాలంలో దేవుడు మన ఇరువురిలో ఎవరి పక్షాన కూడ లేనందునే మేము మీపై విజయాన్ని సాధించేవారము. కాని నేడు దేవుడు మీకు సహకరిస్తున్నాడు. అందుకే నేడు మీరు విజయాన్ని సాధిస్తున్నారు. హుర్‌ముజాన్ హజ్రత్ ఉమర్ రజికు ఈ సమాధానంను ఇచ్చాడు. హజ్రత్ ఉమర్ రజి ఇలా అన్నారు. మూర్ఖత్వపు కాలంలో మీరు విజయం సాధించుటకు గల కారణమేమనగా, మీరు ఐక్యమత్యంతో ఉండేవారు. మేము విడివిడిగా వేరు వేరుగా ఉండేవారము. ఒక పెద్ద కారణం ఏమిటనగా మీరు ఐక్యమత్యంగా ఉండేవారు. మేము పరస్పరం విభేదించుకునేవారము. ఆ తరువాత హజ్రత్ ఉమర్ రజి హుర్‌ముజాన్‌తో నీవు పదే పదే వాగ్ధాన భంగం చేసేవాడివి. ఇందుకు కారణం ఏమిటి? అని అడిగారు. నేను ముందుగా తెల్పినట్లుగా అతడు వాగ్ధాన భంగం చేసినందుకే ముసల్మానులు అతనితో యుద్ధం చేశారు. ఎందుకనగా వారు ఒక మంచి పోరుగువారిగా ఉండాలని కోరుకోవడం లేదు. అందుకు హుర్‌ముజాన్ నేను సమాధానం చెప్పడానికి ముందే నన్ను హత్య చేస్తారనే భయం నాలో ఉన్నదని అన్నాడు. హజ్రత్ ఉమర్ రజి భయపడవలసిన అవసరం లేదు అని ధైర్యాన్ని ఇచ్చారు. అందుకు హుర్‌ముజాన్ మంచినీటిని అడిగాడు. అతని కోసం పాత ఒక పాత్రలో మంచినీటిని తీసుకరావడం జరిగింది. అందుకు హుర్‌ముజాన్ నేను ఇలాంటి పాత్రలో మంచినీటిని త్రాగను. అవసరమైనచో మరణించిన పర్వాలేదు అని అన్నాడు. అందుకని అతని కోసం ఒక మంచి పాత్రలో మంచినీటిని తీసుకవచ్చారు. అయినా కూడ అతని చేతులు వణకసాగాయి. ఆ తరువాత నేను మంచి నీటిని త్రాగుచుండగా మీరు హత్య చేస్తారనే భయపడుచున్నాను అని అన్నాడు. అందుకు హజ్రత్ ఉమర్ రజి నీవు మంచి నీటిని త్రాగనంత వరకు నీకు ఎలాంటి హాని తలపెట్టడం జరుగుదు అని సమాధానం ఇచ్చారు. ఆ సమాధానం విన్న వెంటనే అతడు నీటిని నేలపై పారబోసాడు. చాలా తెలివి గలవాడు. మంచి నీళ్ళు త్రాగే వరకు నిబంధన కావున ముసల్మానులు మాటకు కట్టుబడి ఉంటారు అని గ్రహించాడు. అందుకే నేనే మంచి నీళ్ళనే త్రాగను అని ఆ నీటిని పారబోసాడు. హజ్రత్ ఉమర్ రజి అతని మరల మంచి నీళ్ళను తీసుకవచ్చి ఇవ్వండి, అతనిని దాహంతో ఉండగా హత్యచేయకండి అని ఆదేశించారు. వాగ్దానం భంగం, అల్లరులు, అలజడులు సృష్టించినందున, ముసల్మానులపై పదే పదే దాఢి చేసినందున మరణధండనే అతనికి సరైన శిక్ష. మొత్తానికి హుర్‌ముజాన్ నాకు దాహం వేయడం లేదు కాని నేను కేవలం అభయంను పొందడానికే మంచినీళ్ళు అడిగాను అని అన్నాడు. అనగా చివరికి నిజం చెప్పాడు. ఆ తరువాత హుర్‌ముజాన్ ఇస్లాంను స్వీకరించాడు. మదీనాలోనే జీవించసాగాడు. హజ్రత్ ఉమర్ రజి అతని కోసం 2000ల పించన్‌ను మంజూర్ చేశారు. (సీరత్ అమీరుల్ మోమినీన్ ఉమర్ బిన్ ఖత్తాబ్, అస్సలాబి, పుట 422-425, దారుల్ మాఅరుఫ బెహ్‌రూత్ 2007) (అల్ అఖ్‌బార్ అత్తవాల్ అల్లామా అబూ హనీఫా దీనూరి పుట 188-190, ప్రచురణ దారుల్ కుతుబుల్ ఇల్మియత్ బెహ్‌రూత్ 2001) ( ఫతహుల్ బల్దాన్, పుట 536, ప్రచురణ మొసస్సతుల్ ముఆరిఫ్ బెహ్‌రూత్ 1987) ( ముఅజముల్ బల్దాన్ సంపుటి 3, పుట19, సంపుటి 2, పుట 34, దారుసాదిర్ బెహ్‌రూత్ 1977).

ఇఖ్దుల్ ఫరీద్‌లో ఇట్లు వ్రాయబడెను. హుర్మ్‌జాన్‌ను హజ్రత్ ఉమర్ రజి వద్దకు బందీగా తీసుకొచ్చినప్పుడు వారు అతనికి ఇస్లాం సందేశము అందించారు. కాని హుర్మ్‌జాన్ తిరస్కరించెను. ఇతనిని హత్య చేయాలని హజ్రత్ ఉమర్ రజి ఆదేశించారు. అతనిని హత్య చేయబోతుండగా ఓ అమీరుల్ మోమినీన్ నాకు మంచినీళ్లు ఇవ్వగలరా? అని అడిగాడు. అందుకు మంచి నీళ్ళు త్రాగించాలని హజ్రత్ ఉమర్ రజి ఆదేశించారు. మంచినీళ్ల పాత్ర అతని చేతికి ఇవ్వగా నేను మంచినీళ్లు త్రాగేంత వరకు సురక్షితంగా వుండగలనా? అని అడిగాడు. అవునని హజ్రత్ ఉమర్ రజి అన్నారు. అప్పుడు మంచినీళ్ల పాత్ర అతను చేతి నుండి పడవేసెను. మీరు మీ వాగ్దానమును పూర్తి చేయగలరని అతడనెను. నేను నీకు కొంత గడువు ఇస్తానని హజ్రత్ ఉమర్ రజి చెప్పిరి. నువ్వు ఎలా వ్యవహరిస్తావో చూస్తాను. అతని నుండి ఖడ్గము దూరము చేయబడినప్పుడు అతడు **అష్‌హదు అల్లా ఇలాహ ఇల్లల్లాహ్ వహ్‌దహు లా షరీకలహు వఅన్న ముహమ్మదన్ అబ్దుహు వరసూలుహు** చదివెను. అనగా అల్లాహ్ తప్ప మరెవరు ఆరాధ్యదైవము లేరని, అతనికి ఎవరు సాటి లేరని, ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం అతని దాసుడు ప్రవక్త అని నేను సాక్ష్యమిస్తున్నాను. నువ్వు ఇంతకు ముందే ఎందుకు విశ్వసించలేదని హుర్మ్‌జాన్‌ను హజ్రత్ ఉమర్ రజి ప్రశ్నించిరి. ఓ అమీరుల్ మోమినీన్! ఖడ్గము నా తలపై పెట్టి వున్నందున ఖడ్గ భయముతో నేను విశ్వాసించానని ప్రజలు అంటారని నేను భావించితినని హుర్మ్‌జాన్ సమాధానమిచ్చెను. అనంతరం హుర్మ్‌జాన్‌తో హజ్రత్ ఉమర్ రజి ఈరాన్‌పై దాడి చేయుట గురించి సలహాలు తీసుకునేవారు. అతని అభిప్రాయము ప్రకారము ఆచరించేవారు. (అల్ ఇఖ్దుల్ ఫరీద్, సంపుటి 2, పుట 144, ప్రచురణ దారే అర్ఖమ్, బెహ్‌రూత్ 1999).

అనంతరం అతడు హజ్రత్ ఉమర్ రజికు సలహాదారునిగా మారెను.

హజ్రత్ ఉమర్ రజి అమరత్వములో హుర్మ్‌జాన్ హస్తముండెనని కూడ అనుమానిస్తారు. (తారీఖే ఇస్లాం, బ ఎహ్‌ద్ హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు ముకర్రం సయ్యద్‌మీర్ మహ్‌మూద్ అహ్మద్ నాసిర్ సాహెబ్ పుట 135) కాని ఈ అనుమానము సముచితము కాదని హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజి భావించేవారు. ఖిసాస్ సూక్తి విశ్లేషణలో హజ్రత్ ముస్లిహ్ మౌవూద్ ఇట్లు వివరించారు. "పవిత్ర ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వద్దకు ఒక ముస్లిం హాజరుపర్చబడెను. వాగ్దానము మేరకు ఇస్లామీయ ప్రభుత్వ పౌరునిగా మారిన ఒక అవిశ్వాసుణ్ణి ఆ ముస్లిం హతమార్చెను. అనగా అతనితో వాగ్దానము కుదిరినను అతనిని హత్య చేసెను. ఆ ముస్లింను హత్య చేయాలని వారు ఆదేశించారు. వారిట్లనిరి. వాగ్దానము పూర్తి చేయువారిలో నేను అందరికంటే ఎక్కువ వాగ్దానము పూర్తి చేయువాడను. వాగ్దానము చేయబడిన వ్యక్తిని ఎందుకు హత్య చేశారు. కావున శిక్షగా ముస్లింను కూడ హత్యచేయబడెను. తబ్రానీలో హజ్రత్ అలీ రజి పేరున ఒక కథనము ఇట్లు వ్రాయబడెను. ఒక ముస్లిం ఒక జమ్మీని హత్య చేసెను. కావున ఆ ముస్లింను హత్య చేయాలని వారు ఆదేశించారు. లా యుఖ్తలు ముమినున్ బికాఫిరిన్ అనగా ఒక విశ్వాసి ఒక అవిశ్వాసికి బదులుగా హత్య చేయబడడని హదీసులో గలదని ప్రజలు అంటారు. కాని హదీసు మొత్తం చూసినచో ఈ సమస్య పరిష్కారమవుతుంది. హదీసు అసలు పదములు ఇట్లు గలవు. లా యుఖ్తలు ముమినున్ బికాఫిరిన్ వలా జూ అహ్‌దిన్ ఫీ అహ్‌దిహీ. ఈ హదీసులోని రెండవ వాక్యము వలా జూ అహ్‌దిన్ ఫీ అహ్‌దిహీ దీని భావమును పరిష్కరించును. ముస్లిం బదులు అవిశ్వాసి హత్య చేయబడడని అర్థము చేసినచో వాగ్దానము పొందని వ్యక్తిని కూడ అవిశ్వాసి బదులుగా హత్య చేయరాదని అర్థము చేయవలసి వచ్చును. కాని దీనిని ఎవరు అంగీకరించరు. ఇక్కడ అవిశ్వాసి అనగా యుద్ధ శత్రువైన అవిశ్వాసి సాధారణ అవిశ్వాసి కాదు. యుద్ధము చేస్తున్న అవిశ్వాసులు సాధారణ అవిశ్వాసులు కారు. అందుకే జిమ్మి అవిశ్వాసి సైతం యుద్ధ అవిశ్వాసికి బదులుగా హత్య చేయబడడు.

ఇప్పుడు మనము అనుచరుల ఆచరణ పద్ధతిని చూచెదము. అనుచరులు కూడ అవిశ్వాస హంతకుణ్ణి శిక్షించేవారని తెలుస్తుంది. తబ్రీలో ఇట్లు వ్రాయబడెను. అందులో ఖుమాజ్‌బాన్ బిన్ హుర్మ్‌జాన్ తన తండ్రి హత్య సంఘటనను ఇట్లు ప్రస్తావించెను. హుర్మ్‌జాన్ ఈరాన్ నాయకుడు, నక్షత్రముల పూజారిగా వుండెను. హజ్రత్ ద్వితీయ ఖలీఫా హత్య కుట్రలో అతడు పాల్గొనని అనుమానిస్తారు. అప్పుడు పరిశోధించకుండానే ఉద్రేకమునకు

గుర్రై ఉమర్ రజి కుమారుడు ఉబైదుల్లాహ్ అతనిని హత్య చేసెను. ఈరానీ ప్రజలు మదీనాలో పరస్పరం కలుసుకునేవారు. ఇతర దేశములకు వెళ్లినప్పుడు మాతృ దేశ ప్రేమ ప్రత్యేకత సంతరించుకొనును. హ్జ్రత్ ఉమర్ రజి హంతకుడు ఫేరోజ్ నా తండ్రితో కలిసెను. అతని వద్ద ఒక కత్తి వుండెను. అది రెండు వైపుల సన్నగా చేయబడెను. నా తండ్రి ఆ కత్తిని పట్టుకొనెను. నువ్వు ఈ దేశములో ఈ కత్తితో ఏ పని చేస్తావు. అనగా ఇది శాంతియుత దేశము. ఇక్కడ ఇటువంటి కత్తుల అవసరమేముంది. దీనితో నేను ఒంటెలను మేపుతుంటాను. వారిద్దరు మాట్లాడుతున్నప్పుడు ఎవరో వారిని చూసెను. తర్వాత హ్జ్రత్ ఉమర్ రజి అమరులైనప్పుడు ఆ కత్తిని ఫేరోజ్‌కు హుర్ముజ్ ఇస్తుండగా నేనే చూశానని అతడు చెప్పెను. హుర్ముజాన్ కుమారుడు ఇట్లు తెలుపుతున్నాడు. కావున హ్జ్రత్ ఉమర్ రజి చిన్న కుమారుడైన ఉబైదుల్లాహ్ వెళ్లి నా తండ్రిని హత్య చేసెను. హ్జ్రత్ ఉస్మాన్ రజి ఖలీఫా అయినప్పుడు వారు నన్ను పిలిపించిరి. ఉబైదుల్లాహ్‌ను పట్టుకొని నాకు అప్పగించిరి. ఓ నా కుమారుడా! ఇతడు నీ తండ్రి హంతకుడు. ఇతనిపై మా కంటే ఎక్కువ నీకే హక్కు వుంది. కావున ఇతణ్ణి నువ్వు హత్య చెయ్యగలవు. నేను అతణ్ణి పట్టుకొని నగరము నుండి బయటికి వచ్చాను. మార్గములో నాతో కలిసే ప్రజలు నా వెంట నడవసాగిరి. కాని నన్నెవరు ఎదురించలేదు. ఇతనిని వదలిపెట్టాలని వారు నాతో విన్నవించుకొనేవారు. ఇతణ్ణి హత్య చేయు హక్కు నాకు వున్నదా లేదా అని నేను ముస్లిములందరిని ఉద్దేశించి అడిగినాను. ఇతణ్ణి హత్య చేయు హక్కు నీకు గలదని అందరు చెప్పిరి. అనసంతరం ఉబైదుల్లాహ్‌ను తిట్టసాగిరి. ఇతడు చాలా తప్పు చేశాడని అనిరి. ఇతనిని నా నుండి విడిపించుకునే హక్కు మీకు వున్నదా అని నేను ప్రజలను అడిగినాను. లేనే లేదని వారనిరి. సాక్ష్యాలు లేకుండానే ఇతడు ఇతని తండ్రిని హత్య చేశాడని మరల తిట్టసాగిరి. అప్పుడు నేను అల్లాహ్ మరియు ప్రజల కొరకు అతణ్ణి విడిచి పెట్టాను. ఇన్ని సిఫారసులు వచ్చినప్పుడు, ప్రశ్నోత్తరాలు జరిగిన తర్వాత నేను అల్లాహ్ మరియు ప్రజల కొరకు అతణ్ణి విడిచి పెట్టాను. ముస్లిములు అధికానందముతో నన్ను తమ భుజాలపై ఎత్తుకొనిరి. అల్లాహ్ ప్రమాణముగా ఈ ఆనందములో నేను ప్రజల తలలు, భుజాల మీదుగానే ఇంటికి చేరుకున్నాను. వారు నన్ను భూమిపై కాలు మోపనివ్వలేదు. ఈ కథనము ద్వారా తెలుస్తున్నదేమనగా అనుచరులు కూడ ముస్లిమేతరుణ్ణి ముస్లిం హతమార్చినచో ఆ ముస్లిం హంతకునికి శిక్ష విధించేవారు. ఏ ఆయుధంతో మరణించినను అతడు హత్యకు గురగునని కూడ రుజువగుతుంది. హంతకుణ్ణి బంధించుట, అతనికి శిక్ష విధించు కర్తవ్యము ప్రభుత్వముదేనని కూడ రుజువుగుతుంది . ఇతడు ముస్లింగా మారెనని తెలుస్తుంది. కాని ముస్లిమేతరుడైనను అతనితో కూడ ఇలాగే వ్యవహరించబడును. ప్రతి వ్యక్తి శిక్షించలేడు. ప్రభుత్వము శిక్షించును. ఎందుకనగా ఉబైదుల్లాహ్ బిన్ ఉమర్‌ను స్వయంగా హ్జ్రత్ ఉస్మాన్ బంధించిరని, హత్య చేయుటకు హుర్ముజాన్ కుమారునికి కూడ వారే అప్పగించారని కథనము ద్వారా తెలుస్తుంది. హుర్ముజాన్ వారుసులలో ఎవరు కూడ వాజ్యము మోపలేదు, అతనిని బంధించలేదు. హ్జ్రత్ ఖలీఫా సానీ ఇంకా ఇట్లనిరి. ఇచట మరో సందేహమును నివృత్తి చేయుట కూడ ముఖ్యమే. హంతకుణ్ణి శిక్షించుటకు హతుని వారుసులకు అప్పగించాలా లేక ప్రభుత్వము స్వయంగా శిక్షించాలా? హ్జ్రత్ ఉస్మాన్ రజి ఇలాగే చేశారు. శిక్షలో ఇదొక భాగమని గుర్తుంచుకోవలెను. అందుకే ఇస్లాం దీనిని ప్రతి కాలపు అవసరములకు అనుగుణంగా ఆచరించాలని వదిలి పెట్టెను. ప్రజలు తమ నాగరికత, పరిస్థితులను బట్టి ఏ పద్ధతిని సముచితంగా భావించునో ఆ పద్ధతిని అనుసరించాలని వదిలి పెట్టెను. ఈ రెండు పద్ధతులు సైతం తమ తమ కాలములో ప్రయోజనము కలిగించుననుటలో ఎలాంటి సందేహం లేదు.

(తఫ్సీరే కబీర్, సంపుటి 2, పుట 359-361).

ఈ ప్రస్తావన ఇంకా కొనసాగుతుంది. తర్వాత ప్రస్తావించబడును. ఇన్‌షాఅల్లాహ్. ఇప్పుడు నేను కొందరి మృతులను గురించి ప్రస్తావించ దలచితిని. అనసంతరం వారి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన కూడ చదివింతును.

వీరిలో మొదటి ప్రస్తావన గౌ॥ ప్రొఫెసర్ సయ్యిదహ్ నసీమ్ సయీద్ గారు. వీరు ముహమ్మద్ సయీద్ గారి సతీమణి. పరిశోధకులైన హ్జ్రత్ అల్‌హాజ్ హాఫిజ్ డాక్టర్ సయ్యిద్ షఫీ ఢిల్లీ గారి కుమార్తె. గత కొద్ది రోజుల క్రితం 88 సం॥ల వయసులో పాకిస్తాన్‌లో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి ఇన్నా వఇలైహి రాజివూన్. వీరి తండ్రి హ్జ్రత్ అల్‌హాజ్ హాఫిజ్ డాక్టర్ సయ్యిద్ షఫీ ఢిల్లీ గారు అనేక పుస్తకముల రచయిత. మంచి వాగ్దాటి, గొప్ప స్థాయి గల పత్రికాకారులు. వీరు ఢిల్లి నుండి 16 పత్రికలు ప్రచురించారు. హ్జ్రత్ సయ్యిద్ షఫీ అహ్మద్ గారు 12 సం॥ల వయసులో హ్జ్రత్ మసీహ్ మౌఊవూద్ అలైహిస్సలాం బైఅత్ చేసిరి. ఆసియా ఉపఖండములోనే గొప్ప స్థాయి గల సూఫీ కవి, ధర్మమూర్తులు ఖ్వాజా మీర్ దర్ద్ గారి వంశస్తులు. ఈ విధంగా హ్జ్రత్ మీర్ నాసిర్ నవాబ్ గారి బంధువులలో ఒకరు. హ్జ్రత్ సయ్యిద్ షఫీ అహ్మద్ గారు వరుసకు హ్జ్రత్ అమ్మాజాన్‌కు (అక్క కుమారులు) కొడుకు అయ్యేవారు. 1957 సం॥లో గౌ॥ ముహమ్మద్ సయీద్ అహ్మద్ గారు సబ్ ఇంజనీర్ లాహోర్ ఛావునితో వీరి వివిహము జరిగెను. వీరి కుమార్తె ఖాలిదహ్ గారిట్లు వ్రాసిరి. నా అమ్మమ్మ తల్లిదండ్రుల వివాహ సంబంధము కుదర్చుతు నిష్టాపరతను దృష్టియందుంచుకొనిరి. వరుడు 22, 23 సం॥ల వయసులోనే మంచి ఖాయిద్ అని చూశారు. వారి గురించి హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ రజియల్లాహు అన్‌హు ఇట్లు ఉపదేశించారు. నిస్సందేహంగా అదొక నిర్జీవ మజాఅత్‌గా వుండెను. దానిలో ప్రాణము ఊదబడెను. ఈ సేవకు ముఖ్య కారకులు వారి ఖాయిద్ ముహమ్మద్ సయీద్‌తో పాటు వారి కొందరు సహాయకులు. ఈ విధంగా వారు ప్రత్యేక ప్రశంసలకు అర్హులు. వీరి అనగా నసీమ్ సయీద్ గారి భర్తను హ్జ్రత్ ముస్లిహ్ మౌవూద్ చాలా ప్రశంసించిరి. ఇదే విషయమును దృష్టియందుంచుకొని నసీమ్ సయీద్ గారి తల్లి వారితో వారి వివాహము కుదిర్చిరి. నసీమ్ సయీద్ గారికి నలుగురు కుమారులు ఇద్దరు కుమార్తెలు వున్నారు. వీరి ధార్మిక సేవల కాలము 1954 సం॥ నుండి మొదలైనది. వీరు హ్జ్రత్ సయ్యిదహ్ ఛోటీ ఆపా వెంట పని మొదలు పెట్టారు. 2015 వరకు సుమారు 61 సం॥లు ఈ సేవలు కొనసాగినవి. ఎందుకనగా సయీద్ గారు సైన్యములో వుండిరి. వారి తబాదలా అయ్యేది. కావున వారి వెంట వీరు కూడ వివిధ నగరములకు వెళ్ళిరి. కావున వివిధ నగరములలో సేవలందించు అనుగ్రహము వీరికి లభించినది. వీరు స్వయంగా కూడా చాలా విద్యావంతురాలైన మహిళగా ఉండిరి. సుమారు 20 వరకు వీరు రచనలు చేశారు. ఇందులో ప్రవక్తల గురించి కథలు కూడ వున్నాయి. ధర్మమూర్తుల గురించి వీరు చాలా పుస్తకములు వ్రాశారు. వీరి కుమార్తె హామిదహ్ ఘఫూర్ మన్నాన్ ఇట్లనిరి. నా తల్లి ప్రార్థన చేసేవారు, ఆచరించేవారు, వినమ్రురాలు, విశ్వాసపాత్రురాలు. త్యాగధనులు, నిరాడంబరురాలు. ప్రేమ, ఆప్యాయతకు మూలం. దుఃఖముతో దుఆ చేస్తున్నట్లు ఎల్లప్పుడు వారిని చూశాను. తహజ్జుద్, నవాఫిల్‌లకు తగు ఏర్పాట్లు చేస్తూ చూశాను. హ్జ్రత్ ఖలీఫతుల్ మసీహిస్సాని నుండి ఇప్పటి వరకు వారఊ నలుగురు ఖలీఫాలతో స్వంత అభిమానము పెంచుకొనిరి. జమాఅత్ సేవ చేయుటుకు వారికి అనుగ్రహము సైతం లభించెను. ఇక్కడ నాతో వారు భేటి కాలేకపోయారు. కాని లేఖల ద్వారా

99633 83271 Pro. SK.Sultan 97014 62176
Oxygen Nursery
All kind of Plants are Available.
➤ Rajahmundry
➤ Kadiyapu lanka, E.G.dist.
➤ Andhra Pradesh 533126.
➤ #email. oxygennursery786@gmail.com
Love for All...Hatred for None

**నూరుల్ ఇస్లాం శాఖ:**
**అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌ను గూర్చి సరైన వివరాలు తెలుసుకోవడం కోసం మీరు ఈ క్రింది టోల్ ఫ్రీ నెంబర్‌ను సంప్రదించగలరు.**
**టోల్ ఫ్రీ నెంబర్: 1800 103 2131**
**సంప్రదించు సమయం: ప్రతిరోజు ఉదయం 08:30 నుండి రాత్రి 10:00 వరకు. (ప్రతి శుక్రవారం సెలువు).**

ఎల్లప్పుడు తమ అభిమానమును వ్యక్తపరిచేవారు. వారి పిల్లలు కూడ ఇదే వ్రాశారు. నాకు వారి ఉత్తరములు వచ్చినప్పుడు నాకు కూడ ఇదే అవగతమయ్యేది. మాటల వరకే పరిమితం కాక వాస్తవంగా ఖిలాఫత్ పట్ల వినమ్రత, విశ్వసనీయత కలిగి వున్నారని తెలిసేది. వారి సంతానము కూడ వారి వలె ఈ సంబంధమును కొనసాగించుగాక!

వారి పెద్ద కుమారుడు ఖాలిద్ సయీద్ గారిట్లు తెలిపిరి. దైవ సంబంధము గురించి వారు చెప్పేవారు. మీరు దైవ సంబంధమును ఎల్లప్పుడు ఎలా అలవర్చుకోవాలనగా ఈల్లాహ్ మీ ముందు ఒక మిత్రుని వలె వుండవలెను. హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లంతో నిజమైన అభిమానము పెంచుకోగలరు. వారు స్వయంగా పెంచుకున్నారు. పిల్లలకు కూడ చెప్పారు. హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం, జమాఅత్‌తో ప్రగాఢమైన ఆధ్యాత్మిక సంబంధమును స్వయంగా నెరిపిరి. పిల్లలకు కూడ ఉపదేశించిరి. ఖిలాఫత్‌తో సంపూర్ణ విధేయత స్వయంగా వహించిర మాకు కూడ నేర్పించిరి. జమాఅత్ సేవ కొరకు ఎల్లప్పుడు సిద్ధంగా వుండేవారు. చిన్నప్పటి నుండే నమాజులు, ఇస్లామీయ విషయములను క్రమం తప్పకుండా పాటించుటకు మాకు అలవాటు వేసిరి, చెప్తుండు వుండేవారు. నడుస్తు ప్రజా సేవ చేసేవారు. ప్రజల కొరకు సైలభ్యములను సృష్టించండని అనేవారు. ఆర్థి త్యాగము వైపు ప్రత్యేక శ్రద్ధ వుండెను. ఆర్థిక త్యాగము చేసిన తర్వాత ఇంటి ఖర్చులు నడిపించేవారు. ప్రతి రోజు పవిత్ర ఖుర్ఆన్ పఠనము చేసేవారు. ఇందుకు మమ్ములను కూడ ఆదేశించేవారు. బంధుత్వము అనగా ప్రతి పేద, ధనిక బధువులతో సత్సంబంధము పెట్టుకునేవారు. ఇది వారి ప్రత్యేకత. ఇందుకు మమ్ములను కూడ ఆదేశించేవారు. దైవ సందేశము అందించుటకు ఎల్లప్పుడు సిద్ధముగా వుండేవారు. తహజ్జుద్ చదవవలెనని మాకు పదే పదే చెప్పేవారు. విద్యను పెంచుకొనుటకు మాకు పాఠాలు చెప్పేవారు. ఎల్లప్పుడు నవ్వుతు వుండండి. ఎవరికి చెడు ఆలోచించకండి. అతిథి మర్యాదలు చేయుటలో వారు చాలా ముందుండేవారు. అల్లాహ్ తఆలా వారితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! స్థాయి అంతస్థులను పెంచుగాక! వారి పిల్లలో కూడ ఈ సద్గుణములను కొనసాగించుగాకక్మ్మ వారి పుణ్యములను వారి పిల్లలు కొనసాగించుటకు అనుగ్రహించుగాక!

మరో ప్రస్తావన దావూద్ సెలేమాన్ బట్ జర్మని గారిది. వీరు 46 సం॥ల వయసులో క్యాన్సర్ వ్యాధితో మృతి చెందిరి. **ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.** హజ్రత్ మసీహ్ మౌవూద్ అలైహిస్సలాం అనుచరులైన వీరి ముత్తాత (పడ్‌దాద) హజ్రత్ అబ్దుల్ హకీమ్ బట్ గారి ద్వారా అహ్మదియ్యత్ వీరి వంశములో వచ్చినది. వీరి జ్ఞాపకార్థం భార్యతో పాటు ఒక కుమార్తె ఇద్దరు కుమారులున్నారు. వీరి భార్య సమీరా దావూద్ గారిట్లు తెలిపిరి. జమాఅత్ సేవ చేయుటకు ఎల్లప్పుడు సిద్ధముగా వుండేవారు. ఏదో ఒక విధంగా అధికాధికముగా జమాఅత్ సేవ చేయాలని వారు కోరుకునేవారు. వాస్తవరూపంలో ధర్మమునకు ప్రాపంచికముపై ప్రాధాన్యతనిచ్చేవారు. తెలిసినవారందరు ఇలాగే చెప్తున్నారు. వారి ముఖముపై ఎల్లప్పుడు చిరునవ్వు వుండేది. దాన ధర్మములలో చాలా ముందుండేవారు. అనుక్షణం సేవ చేయుటకు సిద్ధముగా వుండేవారు. ఇక్కడ జర్మనీ నుండి ప్రత్యేక రక్షణ డ్యూటీలు చేసేవారు. వారి బృంద సభ్యులు కూడ ఇలాగే వ్రాశారు. చాలా సంతోషముతో సంపూర్ణ బాధ్యతతో డ్యూటి చేసేవారు. ప్రతి పని మొదలు పెట్టే కంటే ముందు పవిత్ర ఖుర్ఆన్ పఠించుట వారి ప్రత్యేకత. వారు ఎల్లప్పుడు చాలా చక్కగా డ్యూటీలు ఇస్తున్నట్లు నేను కూడ చూశాను. అల్లాహ్ తఆలా వారి సంబంధీకులకు సహనము, ధైర్యము ప్రసాదించుగాక! వారి పుణ్యములను వారి పిల్లలు కొనసాగించుటకు అనుగ్రహించుగాక!

మరో ప్రస్తావన జాహిదహ్ పర్వీన్ గారిది. వీరు గులాం ముస్తఫా ఈవాన్ ధపై జిల్లా సియాల్కోట్ గారి సతీమణి. 61 సం॥ల వయసులో మృతి చెందారు. ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్. వారి కుమార్తె హిబతుల్ కలీమ్ గారిట్లు తెలిపిరి. మన ముబల్లిఘ్ జమీల్ తబస్సుమ్ అబ్బకరిస్తాన్ రష్యా గారి సతీమణి ఇట్లనిరి. నా తల్లి అల్లాహ్ తఆలా కృపానుసారము సన్మతః అహ్మదీయులు. వసియ్యత్ చేసి వుండిరి. వారి ఇంట్లో వంశములో అహ్మదియ్యత్ వారి తండ్రి తల్లి దాదా దీవాన్ బఖ్ష్ గారి ద్వారా అహ్మదియ్యత్ వచ్చెను. ఇంకా ఇట్లు తెలిపిరి. నాకు తెలివి వచ్చినప్పటి నుండి తహజ్జుద్ నమాజ్‌ను విడిచి పెట్టినట్లు నేను చూడలేదు. జమాఅత్, ఖిలాఫత్‌తో అమితాభిమానము పెంచుకోవాలని పిల్లలకు కూడ నొక్కిచెప్పేవారు. వారి ముగ్గురు అల్లుండ్లు జీవిత సమర్పితులే. ముబల్లిఘీన్లతో వివాహము చేసుకున్న ఇద్దరు కుమార్తులు విదేశాలలో వున్నందున తుది సమయములో తమ తల్లి వద్దకు రాలేకపోయిరి. చూడలేక పోయిరి. అల్లాహ్ తఆలా మృతురాలితో శ్రీమాగునము, కరుణతో వ్యవహరించుగాక! వారి పుణ్యములను వారి పిల్లలకు కొనసాగించుటకు అనుగ్రహించుగాక!

మరో ప్రస్తావన రానా అబ్దుల్ వహీద్ లండన్ గారిది. వీరు చౌధ్రి అబ్దుల్ హై గారు తహ్సీల్ జడాన్వాలా జిల్లా ఫైసలాబాద్ గారి కుమారులు. 26 జూన్‌కు గుండె నొప్పితో వీరి మృతి చెందిరి. **ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.** అల్లాహ్ తఆలా కృపానుసారము వసియ్యత్ చేసి వుండిరి. అన్సారుల్లాహ్‌లో వీరు చాలా కష్టపడి పని చేశారు. దీనికి తోడు మస్జిద్ ఫజల్ ప్రాంతములో ఆర్థిక కార్యదర్శి, అతిథి మర్యాదల కార్యదర్శిగా కూడ సేవలందించారు. చాలా శ్రమటోడ్చి పని చేసేవారు. చాలా ఆనందముతో సేవలన్ని చేసేవారు. అల్లాహ్ తఆలా మృతునితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వారి పిల్లలకు, సంబంధీకులకు కూడ ఓర్పు, సహనము కల్గించుగాక!

మరో ప్రస్తావన అల్‌హాజ్ మీర్ ముహమ్మద్ అలీ మాజీ అమీర్ జమాఅత్ బంగ్లాదేశ్ గారిది. వీరు 84 సం॥ల వయసులో మృతి చెందారు. **ఇన్నా లిల్లాహి వఇన్నా ఇలైహి రాజివూన్.** వీరు స్థానిక, జాతీయ స్థాయిలో అనేక పదవులను అలంకరించిరి. 1997 సం॥ నుండి 2003 వరకు బంగ్లాదేశ జాతీయ అమీర్‌గా సేవలందించు అనుగ్రహము పొందిరి. ఇంకా వివాహ సంబంధముల కార్యదర్శి, ప్రచార కార్యదర్శిగా బాధ్యతలు నిర్వహించిరి. 2013వ సం॥ నుండి చివరి శ్వాస వరకు అమీర్ జమాఅత్ ఢాకాగా సేవలందిస్తుండిరి. వీరి అమారత్ హయాంలో బంగ్లా దేశ్ జమాఅత్ చాలా లభివృద్ధి చెందినది. ఆస్తులు, నిర్మాణాల పరంగా చాలా పనులు అయినవి. కేంద్ర మిషన్ హౌజ్ కూడ వీరే నిర్మించారు. ఇంకా మస్జిదులు మొదలగు కూడా చాలా నిర్మించారు. చాలా పుణ్యాత్ములు, వినమ్రులు, ధార్మికులు, తహజ్జుద్ సలుపేవారు, సానుభూతిపరులు, దుఆలు చేసేవారు, ఆర్థిక త్యాగములలో చాలా ముందుండేవారు. పేదల పెన్నిధి, ప్రజలకు ఉపయోగపడే మనిషి. ఖిలాఫత్ అభిమానులు, జమాఅత్‌కు క్రియాశీలక సేవకులుగా వుండిరి. వీరి జ్ఞాపకార్థం ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె వున్నారు. అల్లాహ్ తఆలా సం॥ నుండి వీరితో క్షమాగుణము, కరుణతో వ్యవహరించుగాక! వీరి సంతానము కూడ వీరి పుణ్యములను కొనసాగించుటకు అనుగ్రహించుగాక! నేను చెప్పినట్లు నమాజ్ తర్వాత వీరందరి పరోక్ష అంత్యక్రియ ప్రార్థన చదివింతును.

---ఖుత్బా సానియా---

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ఓ జనులారా! మీ ప్రభువు నుండి మీ వద్దకు సత్యముతో ప్రవక్త వచ్చియున్నాడు. కనుక విశ్వసింపుడు. ఇది మీకు మంచిది.అయినను మీరు నిరాకరించినచో భూమ్యా కాశముల యందున్న దంతయు నిశ్చయముగా అల్లాహ్‌దే. (నిసా: 171). |
|---|---|

దుఆ ఆశించువారు: *Muhammad Nazeer Ahmad sb, Ameer Zila warangal, (Telangana)*

| పవిత్ర ఖుర్ఆన్ బోధనలు | ముందు విశ్వసించి, తరువాత విశ్వానరహితులై, తిరిగి విశ్వసించి, మరల విశ్వాస రహితులై, విశ్వాసరాహిత్యమును పెంపొం దించుకొను వారిని నిశ్చయముగా అల్లాహ్ ఎన్నడును క్షమించడు. వారికి సరియైన మార్గమును చూపడు. (నిసా: 138) |
|---|---|

దుఆ ఆశించువారు: *Darga sb, jamat AhmadiyyaVizag (A.P)*

(జూన్ 8, 2015 సోమవారము )

మరల వారు ఇలా తెలిపారు: ఇక్కడికి వచ్చిన తరువాత నా ఆలోచనలే మారిపోయాయి. నేను చాలా సంతోషముగా ఉన్నాను. ఇంతకు ముందు నేను అల్బానీయా జల్సాలో కూడ పాల్గొన్నాను. కాని ఇక్కడికి వచ్చిన తరువాతనే నేను మనస్ఫూర్తిగా జమాఅత్‌ను స్వీకరించాను.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ “ అల్లాహ్ తాలా మీ మనోభావాలను ఎల్లప్పుడు సజీవంగా ఉంచునుగాకా!” అని వారి కొరకు దుఆ చేస్తూ మరల ఇలా అన్నారు: మీరు అల్బానీయాకు రమ్మని ఆహ్వానిస్తున్నారు కాని ముందుగా అక్కడ 100 నుండి 200ల వరకు జమాఅత్ సభ్యులను తయారు చేయండి.

మరొక మహిళ లిండితా కోనస్త్రారు సాహేబా గారు తమ అభిప్రాయాలను ఈ విధముగా తెలిపారు: జల్సా ఏర్పాట్లు అన్ని విధాలుగా పరిపూర్ణ స్థాయిలో గలవు. ఎక్కడ ఎలాంటి లోపాలు కనిపించలేదు. నేను పురుషుల మరియు స్త్రీల సభా ప్రాంగణాలలోకి వెళ్ళి చూశాను. అన్ని చోట్ల అన్ని రకాల ఏర్పాట్లన్నియు ఉత్తమముగా ఉన్నాయి.

మరొక మిత్రులు ఏర్విన్ క్షేపా గారు తన భార్యతో కలసి జల్సాలో పాల్గొన్నారు. వీరు ఇరువురు న్యాయవృత్తికి చెందిన వారు. వారి శ్రీమతి జల్సాలో పాల్గొనడానికి ముందు బైఅత్ చేయలేదు. కాని అల్ హందులిల్లాహ్ జల్సాలో పాల్గొన్న తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్‌తో భేటి సమయంలో వారు అహ్మదియ్యత్‌ను స్వీకరిస్తున్నట్లు ప్రకటించారు. ఆ సమయంలో వారు తమ అభిప్రాయాలను ఈ విధముగా వ్యక్తపరిచారు: జల్సాలో పాల్గొనడం అద్భుత ఆనందాన్ని ఇచ్చింది. ఎంతో స్వచ్ఛతతో, ప్రేమాభిమానాలతో నిస్వార్థముగా సేవకులు చూపించిన ప్రేమానురాగాలు మనస్సుపై అసాధారణ ప్రభావాన్ని చూపాయి.

వీరు అప్పటి వరకు ఇంకా బైఅత్ చేయలేదని వారిని గూర్చి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ కు తెలిసినప్పుడు హుజూర్ వారితో “ ఒక న్యాయవాదిని మెప్పించుటకు బలమైన ఆధారాలు కావలెయును. కావున మీ భర్త గారు మీకు బలమైన ఆధారాలతో మిమ్ములను మెప్పించవలసి ఉంటుంది. భర్త ఆధారాలు చాలా బలంగా ఉండాలి. అందుకు వారు హుజూర్‌తో ఇలా అన్నారు: నా భర్త నాకు అహ్మదియ్యత్‌ను గూర్చి ప్రచారం చేశారు. చాలా కాలం క్రితమే నేను అహ్మదియ్యత్‌ను మనస్సులో స్వీకరించాను. ఇక్కడికి వచ్చాక చాలా ప్రభావితులరాలినయ్యాను. కావున ఈ రోజు నేను పూర్తి స్థాయిలో సంపూర్ణ నమ్మకంతో మనస్ఫూర్తిగా అహ్మదీయురాలిని అని ప్రకటిస్తూ అహ్మదియ్య జమాఅత్‌లో చేరుతున్నాను. ఈ ప్రకటన చేయు సమయంలో వారు రోధించుచున్నారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ వారి భర్తను ఉద్దేశిస్తూ ఇలా అన్నారు: ఒక కేసును వాదించినందుకు మీకు వచ్చే ఆధాయంలో 10వ వంతు నగదును మీ భార్య అహ్మదియ్యత్‌ను స్వీకరించిన సంతోషంలో మీ భార్యకు బహుమానముగా అందించుము.

మరొక మిత్రులు ఇలా తమ అభిప్రాయాన్ని వ్యక్త పరిచారు: నేను టీచర్‌ను. జల్సాలో పాల్గొనుటకు మొదటి సారిగా వచ్చాను. ఇక్కడి ఆతిథ్యం, స్వచ్ఛత స్వాభిమానాలు నా మనస్సును జయించాయి. నేను నా జీవితంలో మొదటి సారి ఇలాంటి భావోద్వేగాలకు గురైనాను. ఇన్షా అల్లాహ్ వచ్చే సంవత్సరం కూడ నేను నా మరి కొందరి మిత్రులతో కలసి జల్సాలో పాల్గొనుటకు వస్తాను.

మరొక మిత్రులు ఇబ్రాహీం తరోషిలా గారు కూడ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ తో సమావేశ సందర్భములో అహ్మదియ్య జమాఅత్‌లో చేరుతున్నట్లు ప్రకటన చేశారు. ఈ సందర్భముగా వారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వ్యక్త పరిచారు: నాకు చాలా కాలం క్రితమే జమాఅత్‌ను గూర్చిన పరిచయం ఏర్పడింది. కావున జమాఅత్ కార్యక్రమాలలో పాల్గొనేవాడిని. కాని నేను ఎన్నడు కూడ బైఅత్ చేయలేదు. ఈ నిర్ణయం తీసుకోవడంలో నేను చాలా ఆలస్యం చేశాను. కాని ఇప్పుడు కూడ నా వద్ద సమయం ఉన్నది. కావున నేను ఈ రోజు పూర్తి నమ్మకంతో అహ్మదియ్య జమాఅత్‌లో చేరుతున్నట్లుగా ప్రకటిస్తున్నాను. అంతేగాక వీరు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ సన్నిధిలో దుఆకు అభ్యర్థన చేసన్తూ ఇలా విన్నవించుకున్నారు: అల్లాహ్ తాలా నన్ను స్వచ్ఛమైన , ఆచారణాత్మకమైన అహ్మదీయుడిగా తీర్చిదిద్దుగాకా!, జల్సా సాలాన జర్మనీ సమయంలో సేవలందిసన్తూ త్యాగస్ఫూర్తిని ప్రదర్శించిన అహ్మదీయుల వలే నన్ను కూడ మార్చుగాకా!, అహ్మదియ్యత్ ప్రవేశపెట్టుచున్న ఇస్లాంయే నిస్సందేహముగా స్వచ్ఛమైన, సత్యమైన ఇస్లాం. అహ్మదియ్య జమాఅత్ చూపుతున్న సత్యనిదర్శనములు అన్ని విధాలుగా విజయవంతమైనవి, ఈ అహ్మదియ్యత్ కూడ సత్యమైనది. ఈ జల్సా పరిసర ప్రాంతంలో నేను ఒక అసాధారణమైన ఆధ్యాత్మిక అనుభూతిని పొందాను. ఇక్కడ సేవలు అందిస్తున్న ఆహ్మదీయుల వలే నేను కూడ ఒక స్వచ్ఛమైన అహ్మదీయుడిగా పరివర్తనం చెందుతానని నమ్ముచున్నాను. ఇక్కడ అందరు స్వచ్ఛందముగా సేవలు అందించడంను నేను చూశాను. అహ్మదీ యువకులలో ఉన్నటు వంటి ఈ ఓర్పు, ఉత్సాహం, పట్టుదల, సంపూర్ణ విధేయత వంటివన్ని అహ్మదియ్య జమాఅత్ సత్యమైనదనుటకు బలాన్ని చేరుకూర్చుతుంది.

అల్బానియా బృందంలో పాల్గొన్న మరొక మిత్రులు హతీమ్ నాకో గారు తన భార్యతో జల్సాలో పాల్గొన్నారు. ఈ క్రమంలో వారు జల్సాను గూర్చి తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వ్యక్తపరిచారు: నేను జల్సాలో పాల్గొనడానికి ముందు వరకు ఇక్కడ ఎలాంటి కార్యక్రమము నిర్వహిస్తున్నారో నాకు అర్థం కాలేదు. కాని ఇక్కడికి వచ్చిన తరువాత నాకు చాలా సంతోషం కల్గింది. ఇక్కడి వారు ఉత్తమ గుణగణాలతో ఆతిథ్యం అందిస్తున్నారు, వారి ఈ మంచి వ్యవహారము ను చూసు భాగ్యం నాకు లభించినది. వచ్చే సంవత్సరం కూడ నేను నా ఇతర మిత్రులతో కలసి మరల ఆధ్యాత్మిక భరితమైన జల్సాలో పాల్గొనాలనే ఆకాంక్ష నాలో కల్గుతుంది.

మరొక మహిళ సభ్యురాలు మిమోజా కోక్షాజ్ గారు తమ అభిప్రాయాన్ని ఈ విధముగా వ్యక్త పరిచారు: జల్సాలో పాల్గొనడానికి ముందు ఈ జల్సాలు ఎలా నిర్వహిస్తారు అనే విషయం నాకు అర్థమయ్యేది కాదు. కాని ఇక్కడికి వచ్చిన తరువాత జల్సాలో పాల్గొన్న తరువాత అహ్మదియ్య జమాఅత్ ద్వారా ప్రేమాభిమానాలు, ఆప్యాయత అనురాగాలు, ఆతిథ్యపు అసాధారణ ఉదాహరణలను చూసే అవకాశం లభించాయి. జల్సా కోసం ఏర్పాటు చేసిన ఏర్పాట్లు అన్నియు అన్ని విధాలుగా పరిపూర్ణముగా ఆదర్శ వంతముగా ఉన్నాయి.

మరల వారు ఇలా తెలిపారు: ఆర్థిక శాఖతో నేను ముడిపడి ఉన్నందున ప్రతి విషయాన్ని ఎంతో సూక్ష్మముగా చూస్తుంటాను. ఆపై లెక్కలు కట్టుటకు ప్రయత్నిసన్తూ ఉంటాను. మీప్రేమాభిమానాలు, స్వచ్ఛత స్వాభిమానలు నాకు ప్రోత్సాహం లభించినది. కావున నేను ఒక విషయాన్ని తెలుపదలిచాను. జల్సా సమయంలో చాలా వరకు ఆహార పదార్థాలు వ్యర్థమవడం కనిపించాయి. నిర్వాహణ వరంగా ఇంత పటిష్టముగా వ్యవహరించినప్పుడు ఇలాంటి నష్టాలను కూడ మనం నివారించుకోవచ్చును.

అందుకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఈ విధముగా తెలిపారు: జల్సా నిర్వాహణ ఏర్పాట్లు చాలా విశృత స్థాయిలో ఉంటాయి. కావున

**హదీస్ వాక్యములు**

**“ఎవరైతే నాకు సలాంలు పంపుతారో వారికి సమాధానం ఇవ్వడం కొరకు అల్లాహ్ తాలా నా ఆత్మను తిరిగి పంపిస్తాడు. తద్వారా నేను వారి సలాంకు ప్రతి సలాంను పంపగలను”**

**దుఆ ఆశించువారు:** ***Muhammad Vazeer Ahmad sb Babu, Ameer Zila Mahboobnagar, (Telangana)***

J.K WOOD WORKS Mob.9393727201
Spl.Capboard & Interior 7989385296
#8-125/A, Chandanagar, Hyderabad
దుఆ ఆశించువారు: *SK Meera sb, Jagadth giri gutta, Hyderabad, (Telangana)*

ఇలాంటిచిన్న చిన్న లోపాలు సర్వ సాధారణముగా జరుగుతుంటాయి. ప్రజల అభిరుచులు, అలవాట్లు కూడ ఒకే విధముగా ఉండవు. కొందరు రొట్టెల అంచులను త్రుంచి పారేస్తారు, మరికొందరు సరిగా కాలని రొట్టె భాగంను త్రుంచి పారేస్తారు. మొత్తానికి ఆహారం వృధా కాకుండా ఉండడానికి అన్ని విధాలుగా ప్రయత్నిస్తుంటాము, మిగిలిన అహారాన్ని కూడ కాపాడడానికి ప్రయత్నిస్తుంటాము. ఆహారం వృధా కాకుండా చూసుకోవాలి. అహారమే లభించని పేదవారిని గూర్చి ఆలోచించాలి. హుజూర్ అన్వర్ ఆ అతిథురాలికి కృతజ్ఞతలు తెల్పుచూ మీరు మా లోపాలను చూపారు. ఈ విధముగానే సంస్కరించు కోవడం జరుగుతుంది. మరల ఇలా తెలిపారు. నేను ఎల్లప్పుడు జమాఅత్ సభ్యులకు బలహీనతలవైపు శ్రద్ధ చూపుతుంటాను. ఎందుకనగా పరస్పర సమాలోచనల వలనే లోపాలను దూరం చేసుకోవచ్చును.

అల్బానియా బృంద సభ్యుల భేటి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ తో 8గంటల 45 నిమిషాలకు ముగిసింది. చివరిలో సభ్యులందరు ఒక్కొక్కరుగా హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలాతో ఫోటో దిగారు.

తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా ప్రేమతో సభ్యులందరికి పెన్నులు, పిల్లలకు చాక్లెట్స్ ఇచ్చారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు 9 గంటల 15 నిమిషాలకు మస్జిద్ ప్రాంగణంలోకి చేరుకున్నారు. అక్కడ నిర్ణయిత కార్యక్రమము ప్రకారం గౌ॥ హైదర్ అలీ జఫర్ ముబల్లిఘ్ జర్మనీ గారు 20 నిఖాల ప్రకటన చేశారు. ఆ సమయంలో హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కూర్చొని ఉన్నారు. నిఖాల ప్రకటనల చివరిలో హుజూర్ అన్వర్ దుఆ చేయించారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మఘ్‌రిబ్ మరియు ఇషా నమాజ్‌లను కలిపి చదువించారు. నమాజ్‌ల తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

జూన్ 9, 2015, మంగళవారము:

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం నాలుగు గంటల ముప్పై నిమిషాలకు మస్జిద్‌కు వచ్చేసి ఫజర్ నమాజ్‌ను చదువించారు. నమాజ్ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ నివాసానికి వెళ్ళిపోయారు.

ఉదయం వేళ హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు కార్యాలయ లేఖలను, నివేధికలను ఉత్తరములను పరిశీలించి అందుకు అనుగుణమైన సూచనలు సలహాలు ఇచ్చారు.

మస్జిద్ "బైతుస్సలామ్" శంఖు స్థాపన:

ఈ రోజు కార్యక్రమము మేరకు ఇసెర్‌లోహన్ నగరంలో మస్జిద్ బైతుస్సలాము కు శంఖుస్థాపన మరియు వెచిత నగరంలో మస్జిద్ బైతుల్ ఖాదిర్ ప్రారంభోత్సవ కార్యక్రమాలు ఉన్నాయి.

ఆ రెండు కార్యక్రమాల తరువాత హుజూర్ అన్వర్ రాత్రి వేళ ఉస్నాబ్రూక్ జమాఅత్‌లో బస చేసి, అక్కడి నుండి లండన్‌కు వెళ్ళే కార్యక్రమము ఉండెను.

కావున ఈ కార్యక్రమము మేరకు హుజూర్ అన్వర్ అయ్యదల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఉదయం 10 గంటల 45 నిమిషాలకు తమ నివాసం నుండి బయటికి వచ్చారు. అప్పటి వరకు బైతుస్సుబూహ్ బయటి ప్రాంగణం జమాఅత్ సభ్యులు స్త్రీ పురుషులు, బాల బాలికలతో నిండి పోయినది. బాలబాలికలు అందరు బృందాలుగా ఏర్పడి వీడుకోలు పద్యాలు చదువి వినిపించారు.

జమాఅత్ సభ్యులు వరుస క్రమంలో చాలా దూరం వరకు నిలబడి యున్నారు. హుజూర్ అన్వర్ తమ శుభప్రదమైన చేతిని ఊపుతూ జమాఅత్ సభ్యుల వరస క్రమంలో నుండి ముందుకు వెళ్ళి సభ్యురాళ్ళ వరుస క్రమం వద్దకు వెళ్ళి అస్సలాము అలైకుం తెల్పి ఆ తరరువాత దుఆ చేయించారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ బృందం ప్రయాణం కొనసాగించినది. ఫ్రాంక్ ఫాట్ నుండి ఇస్రోలెహన్ మధ్య దూరం 203 కిలోమీటర్లు. ఒక గంట 55 నిమిషాల ప్రయాణం తరువాత 12 గంటల 40 నిమిషాలకు వేర్ జహ్‌రీస్‌జైటెన్ హొటల్‌కు చేరుకున్నారు. ముందు ఏర్పాటు చేసుకున్న కార్యక్రమము మేరకు అక్కడ శంఖు స్థాపన కార్యక్రమము కొరకు కొంత సమయం మేరకు బస చేశారు.

మరల ఒంటి గంట 05 నిమిషాలకు అక్కడి నుండి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు మస్జిద్ బైతుస్సలామ్ శంఖు స్థాపన కొరకు ప్రయాణమైనారు. ఆ భూ ప్రాంతం ఇస్రోలెహన్ నగరపు ఒక ముఖ్య భాగములో గలదు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ హొటల్ నుండి బయలు దేరగానే పోలీస్‌లు రెండు మోటర్ సైకిళ్లపై హుజూర్ బృందానికి రక్షణగా ముందుగా వెళ్ళుచూ దారిని అనుకూలముగా చేయసాగారు. 5 నిమిషాల వ్యవధిలోనే హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి వాహనం ఆ భూ ప్రాంతంకు చేరుకున్నది. అప్పటికే అక్కడ ఉన్నటువంటి ప్రాంతీయ జమాఅత్ సభ్యులు, పిల్లలు, అందరు కలిసి ఎంతో ప్రేమాభిమానాలతో ప్రియమైన హుజూర్‌ను స్వాగతించారు. ప్రాంతీయ జమాఅత్ సభ్యులు ఈ రోజు ఉదయం నుండే తమ ప్రియతమ ఖలీఫా గారి రాక కోసం ఎదురు చూడసాగారు. ఈ రోజు వారందరికి ఆనందం మరియు సంతోషంతో నిండిన రోజు. వారి నగరంలో మొదటి సారి హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారి శుభప్రదమైన పాదములు అడుగులు మోపాయి. ప్రతి ఒక్కరు ఎంతో ఆనందించ సాగారు. జమాఅత్ సభ్యులు ఎంతో గొప్పగా ఎలుగెత్తుతూ నినాదాలు చేశారు. బాల బాలికలు బృందాలుగా ఏర్పడి స్వాగతపు పద్యాలు వినిపించసాగారు.

లోకల్ సదర్ జమాఅత్ గౌ॥రవూఫ్ అహ్మద్ గారు మరియు సఫీరుర్రహ్మాన్ నాసిర్ ముబల్లిఘ్ గారు హుజూర్ అన్వర్‌కు స్వాగతం పలికారు. ఆపై కరచాలనం చేయు భాగ్యంను పొందారు.

ఆ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు నిర్ధేశిత ప్రాంతానికి చేరుకొని అక్కడ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమము ఖుర్‌ఆన్ మజీద్ పఠనంతో ప్రారంభం కాగా, గౌ॥ సఫీరుర్రహ్మాన్ ముబల్లిఘ్ గారు ఖుర్‌ఆన్ పారయణం చేయగా, అజీజం సఅదత్ అహ్మత్ గారు అనువాదంను చదువి వినిపించారు.

అమీర్ సాహెబ్ జర్మని ప్రసంగం:-

అనువాదం తరువాత గౌ॥ అమీర్ సాహెబ్ జర్మనీ గారు తమను తాము పరిచయం చేసుకున్న తరువాత ఆ నగరమును గూర్చి తెల్పుచూ ఇలా అన్నారు: ఈ నగరం ఇస్రోలోహన్ జర్మనీలోనే ఒక ప్రత్యేక నగరం. ఇది రుహ్‌ర్ గెబిట్‌కు అంచున ఉన్నది. అంతేగా ప్రొటెస్టెంట్ చర్చికి పశ్చిమ దిశలో ఉన్నది. ఈ నగరములో ముందు నుండే ముసల్మానుల మూడు మస్జిద్‌లు ఉన్నాయి. నేడు మనం నాలుగవ మస్జిద్‌కు శంకుస్థాపన చేస్తున్నాము.

ఈ నగరంలో అహ్మదియ్యా ముస్లిం జమాఅత్ 1992లో ప్రారంభించ బడింది. ఒక ప్రాంగణంను అద్దెకు తీసుకొని జమాఅత్ కార్యక్రమాలను నిర్వహించేవారము, జమాఅత్ సభ్యుల పెరుగడం వలన ఇప్పుడు ఈ ప్రాంగణం చిన్నదైపోయినది.

మస్జిద్ కోసం ఈ ప్రాంతాన్ని 2009లోనే పరిశీలించాము, 2010లో కొనుగోలు చేయడం జరిగింది. ఈ ప్రాంతం 1615 మర్బా మీటర్ల వైశాల్యం గలదు. కావున దీనిని 96715 యూరోలలో కొనుగోలు చేశాము. ఈ మస్జిద్‌లో పురుషులకు మరియు స్త్రీలకు విడి విడిగా ప్రార్థన ప్రాంగణాలతో పాటు 12 మీటర్ల ఎత్తు వరకు ఒక మినార్‌ను అదే విధముగా 6 మీటర్ల వ్యాసంలో గోపురాన్ని నిర్మించడం జరుగుతుంది. అంతేగాకా 13 వాహనాలకు అనుకూలముగా పార్కింగ్‌ను కూడ ఏర్పాటు చేయడం జరుగుతుంది.

జర్మని ముస్లిమేతర ప్రముఖుల ప్రసంగాలు:

అమీర్ సాహెబ్ జర్మనీ ప్రసంగం తరువాత కౌంటీకి చెందిన కమీష్నర్ మిష్టర్ థామస్ గేమ్కే గారు ప్రసంగించారు.

ప్రసంగంలో వారు ఇలా అన్నారు: గౌరనీయులైన ఖలీఫతుల్ మసీహ్! మీతో మాట్లాడు అవకాశం లభించినందుకు నేను చాలా అదృష్టముగా భావిస్తున్నాను. నేను ఈ జిల్లా ప్రజల తరుపు నుండి ఖలీఫతుల్ మసీహ్‌కు స్వాగతం పలుకుచున్నాను.

ఇస్రోలెహన్ నగరం చాలా అందమైన నగరం. ఈ నగరంలో అనేక రకాల కంపెనీలు

EDITOR
SYED RASOOL NIYAZ
Mobile. :+91 9876332272
SUB EDITOR:
MUHAMMAD AKBAR
Mobile. :+91 9948692101
e-mail: mdakbar1451@gmail.com

REGISTERED WITH THE REGISTERAR OF THE NEWS PAPERS FOR INDIA AT NO: PUNTEL/2016/68817
Weekly BADAR Qadian బదర్ తెలుగు వార పత్రిక
Qadian- 143516, Distt: Gurdaspur (Pb.) INDIA
POSTAL REG NO GDP-38/2020-2022, Vol. 6. Thursday, 26, AUG 2021 Issue No. 34.

MANAGER
SHAIKH MUJAHID AHMAD
Mobile. : +91 99153 79255
e-mail:managerbadrqnd@gmail.com
www.alislam.org/badr

ANNUAL SUBSCRIPTION:Rs.575/- (Per Issue: 11/- ) (WEIGHT: 20-50, grms / issue)

గలవు, నేడు అన్నింటి కన్న ఎక్కువ సంతోషాన్ని కల్గించు విషయమేమనగా ఈ ప్రాంతంలో నూతనంగా మొదటి సారి మస్జిద్ నిర్మాణంను ప్రారంభిస్తున్నారు. మరల వారు ఇలా తెలిపారు: వివిధ సాంస్కృతి, సాంప్రదాయాల ప్రజలు ఒకచోట ఉన్నప్పుడు తప్పకుండా వారు పరస్పరం ప్రేమానురాగాలతో, గౌరవ మర్యాదలతో జీవనంను కొనసాగించాలి. అందరు సమానులే, తమ అభిప్రాయాలను వ్యక్త పర్చు అధికారం, స్వతంత్రము అందరికి ఉన్నది. ఇక్కడ మస్జిద్ నిర్మాణం పూర్తి గావించబడినచో ఈ ప్రాంతమే మన అందరిని ఏకం చేసి సంభాషించు కొనుటకు అవకాశంను కల్పించును. అంతేగాకా పరస్పరం ఒకరు మరొకరిని తెలుసుకునే, అర్థం చేసుకునే అవకాశం కూడ లభిస్తుంది.

మరల వారు ఇలా తెలిపారు: ఈ ప్రాంతంలో ముసల్మానులు శాంతియుతముగా జీవనాన్ని కొనసాగించాలను కోవడం నిజంగా నాకు ఆనందాన్ని కల్గిస్తుంది. ఒకవేళ మనం అందరం జమాఅత్ నినాదమైన “ అందరిని ప్రేమించు - ఎవ్వరిని ద్వేషించకు'' కు అనుగుణముగా నడుచుకున్నచో ప్రపంచం మొత్తం మీద శాంతి నెలకొనును. చివరిలో వారు నేటి కార్యక్రమానికి ఆహ్వానించినందుకు మరల అందరికి కృతజ్ఞతలు తెలిపారు:

వారి తరువాత రాష్ట్ర అసెంబ్లి సభ్యులు గౌ॥ మైకెల్ స్కెప్లర్ గారు తమ ప్రసంగంలో ఈ విధముగా తెలిపారు:

గౌ॥ ఖలీఫతుల్ మసీహ్! మీరు నన్ను ఈ కార్యక్రమానికి ఆహ్వానించి నందుకు ముందుగా నేను మీ అందరికి కృతజ్ఞతలు తెల్పుచున్నాను. నేను చాలా సంతోషంతో ఇక్కడి వచ్చాను. నేను ఇక్కడికి ఎందుకు సంతోషంగా వచ్చాను అనగా అహ్మదియ్య ముస్లిం జమాఅత్ ఈ నగరంలో శాంతి స్థాపన మరియు అభివృద్ధికి కృషి చేయుచున్నది. ఇదియే గాకా అహ్మదియ్య జమాఅత్ కొన్ని రోజుల క్రితమే ఇక్కడ చెట్లను నాటే కార్యక్రమాన్ని చేపట్టినది.

మరల వారు ఇలా తెలిపారు: మీరు శాంతి సందేశాన్ని వ్యాపింప జేస్తున్నారు. ఈ శాంతియుత సందేశాన్ని ఈ నగరంలో వ్యాపింప జేయువారిని, శాంతి యుతముగా ఇక్కడ నివసించువారికి మేము ఎల్లప్పుడు స్వాగతం పలుకుతూనే ఉంటాము.

మరల వారు ఇలా తెలిపారు: కలసి మెలసి ఉండడానికి మత సామరస్యం, గౌరవం, ఇంటిగ్రేషన్ చాలా ముఖ్యం, ఈ ప్రత్యేకతలన్ని అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌లో మనకు కనిపిస్తున్నాయి.

మరల వారు ఇలా తెలిపారు: ఇక్కడి ప్రజలందరి తరుపున నేను అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు స్వాగతం పలుకుచున్నాను. మస్జిద్ ప్రారంభోత్సవ కార్యక్రమము కోసం ఎదురుచూస్తుంటాను. మస్జిద్‌ను నిర్మించడం అనగా మీరు ఇక్కడ శాంతియుతముగా జీవిస్తారు అనడానికి ఒక చిహ్నం. ఇలా ఉండడం వలనే ఐక్యమత్యం ఏర్పడుతుంది.

మరల వారు ఇలా తెలిపారు: జమాఅత్ ఇంటిగ్రేషన్‌లో చాలా ముందు ఉంటుంది. “ అందరికి శాంతి– ఎవ్వరిని ద్వేషించకు” అనే వారి నినాదమే ఇందుకు ప్రధాన సాక్ష్యం. ఇదియే గాకుండా జమాఅత్ సభ్యులు జర్మనీ భాషలోనే జుమా ప్రసంగాన్ని ఇస్తుంటారు. జర్మనిలో 4.1 మిలియన్ సంఖ్యలో ముసల్మానులు ఉన్నారు. వారి కొరకు 210 మస్జిద్‌లు ఉన్నాయి. ఈ ప్రాంతంలో 153 వివిధ వర్గాలకు చెందిన ప్రజలు ఉన్నారు. అందరు సామరస్యముతో కలసి మెలసి ఉంటారు. ప్రజలు పరస్పరం విశాల దృక్పథంతో వ్యవహరించడం చాలా ముఖ్యం, యువకులకు ఏ విధముగా ధార్మికతను నేర్పించాలి, పరస్పరం శాంతి, సామరస్యంలతో ఏ విధముగా కలసి మెలసి ఉండాలో నచ్చజెప్పు విషయంలో మస్జిద్‌లు మరియు చర్చీలు కీలక పాత్రను పోషిస్తున్నాయి.

వీరి తరువాత హెమర్ నగర మేయర్ గౌ॥ మైకెల్ ఎస్కేన్ గారు ఈ విధముగా ప్రసంగించారు: అహ్మదియ్య జమాఅత్ అన్ని కార్యక్రమాలను బహిరంగముగానే చేపట్టుతుందని తెల్పుచూ మేయర్ ఆ విషయంపై ఆనందాన్ని వ్యక్త పరిచారు. నేటి ఈ కార్యక్రమమును కూడ వారు చాటుమాటుగా చేపట్టకుండా అందరితో కలసి మెలసి నిర్వహిస్తున్నారు. ఇక్కడికి నన్ను ఆహ్వానించినందుకు నేను అహ్మదియ్య జమాఅత్‌కు కృతజ్ఞతలు తెల్పుచున్నాను.

మరల మేయర్ గారు ఈ విధముగా తెలిపారు: ఇక్కడి ఇరుగు పొరుగు వారికి ఇక్కడ మస్జిద్ నిర్మిస్తున్నారనే విషయం తెలియగానే వారు కూడ భయాందోళనలకు గురి అయ్యారు. ఇందు కోసం అహ్మదియ్య ముస్లిం జమాఅత్ అనేక అవగాహన కార్యక్రమాలను చేపట్టింది. ఆయా కార్యక్రమాల వలన ప్రజలలో ఉన్నటు వంటి అనుమానాలను, ఆందోళనలను, వారి భయాలను దూరం చేసింది. వారి మదిలో ఉన్నటు వంటి ఇస్లాం యొక్క తప్పుడు రూపం సవరించబడింది. ఫలితముగా విద్వేషాలు ప్రేమానురాగాలుగా మారిపోయాయి. అహ్మదియ్య జమాఅత్ మస్జిద్‌ను నిర్మించి ప్రజలలో ఇస్లాం పట్ల ఉన్న భయాందోళనలను దూరం చేస్తుంది. మరల వారు చివరిలో అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ ప్రసంగం:

వివిధ అతిథుల పరిచయ ప్రసంగాల తరువాత ఒంటి గంట 45 నిమిషాలకు హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహ్ తాలా బినస్రిహిల్ అజీజ్ గారు తమ ప్రసంగాన్ని ఈ విధముగా ప్రారంభించారు:

తషావుద్, తవూజ్ తస్మియ తరువాత హుజూర్ అన్వర్ అయ్యదహుల్లాహు తాలా బినస్రిహిల్ అజీజ్ గారు ఇలా అన్నారు: గౌరవనీయులైన అతిథులందరికి అస్సలాము అలైకుం వరహ్మతుల్లాహి వబర్కాతహు.

అల్లాహ్ తాలా కృపాను సారం నేడు ఈ ప్రాంతంలో అహ్మదియ్య ముస్లిం జమాఅత్‌కు మస్జిద్ కొరకు శంకుస్థాపన కార్యక్రమమును చేపట్లు భాగ్యము లభిస్తున్నది. అమీర్ గారు తమ పరిచయ ప్రసంగంలో ఈ ప్రాంతంను చాలా సుందరీకరించబడిన ప్రాంతముగా పేర్కొన్నారు. నిశ్చయముగా వారు సత్యాన్నే పలికారు. ఎందుకనగా నేను రహదారుల ద్వారా వస్తున్నప్పుడు, ఒక హొటల్‌లో బస చేసినప్పుడు , దాని 5వ అంతస్తు నుండి ఈ సౌందర్యభరిత దృశ్యాలను చూశాను. నిజానికి ఇది చాలా సౌందర్యవంతమైన ప్రదేశం. ఈ ప్రాంతంలో నివసించే ప్రజలు కూడ సౌందర్యవంతమైన జీవనాన్ని కొనసాగించినచో ఈ ప్రాంత సౌందర్యం మిక్కిలి రెట్టింపు అవుతుంది. మానవ సౌందర్యము కేవలం రూపురేఖల వలన సౌందర్యం కాదు. వారి గుణగణాల సౌందర్యమే అసలైన సౌందర్యము అనబడుతుంది. ఇక్కడి ప్రజలు ఎంతో గొప్ప ఉత్తమ గుణగణాలు కల్గిన వారనే విషయం ఇక్కడి ప్రజానికానికి తెలుసు. నిశ్చయముగా ప్రకృతి ఈ ప్రాంత సౌందర్యాన్ని పెంచినప్పుడు ఇక్కడి ప్రజలు తమ ఉత్తమ గుణగణాల ద్వారా ఆ సౌందర్యాన్ని రెట్టింపు చేశారు. అలా ప్రజలందరు సౌందర్యవంతులుగా మారిపోయారు.

(రాబోవు సంచికలో చదవండి).




AL ISLAM
Al Islam - Official website of Ahmadiyya Muslim Community

AHMADIPEDIA
AhmadiPedia.ORG is an official publication of the Worldwide Ahmadiyya Muslim Jamaat, edited and managed by the Ahmadiyya Archive & Research Centre.
Search

Printed & Published by: Jameel Ahmed Nasir on behalf of Nigran Board of Badar. Name of Owner: Nigran Board of Badar. And printed at Fazle-Umar Printing Press. Harchowal Road, Qadian, Distt. Gurdaspur-143516, Punjab. And published at office of Weekly Badar Mohallah - Ahmadiyya, Qadian Distt. Gsp-143516, Punjab. India. Editor:Syed Rasool Niyaz